స్థాపితము 1926 రిజిష్టరు నెం. ఎ92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 239 :: హైదరాబాద్, మంగళవారము 12 - 9 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101517

నాణ్యమైన తేయాకునే ఎగుమతి చేయాలి

కూనూర్, సెప్టెంబర్ 11

తేయాకు పరిశ్రమ వారు తమ సరుకు నాణ్యతను పెంపొందించాలని మంచి సరుకునే ఎగుమతి చేయాలని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ సలహా ఇచ్చారు. ఇతర దేశాల తేయాకుకన్నా మన తేయాకు నాణ్యత తక్కువగా లేకపోవడం సంతృప్తి కల్గిస్తున్నా ఇది ఇంకా ఉత్తమంగా ఉండటం గర్వకారణం కాగలదని దక్షిణఇండియా, యునైటెడ్ ప్లాంటర్స్ అసోసియేషన్ 69 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలిపారు.

మూడవ ప్రణాళికా కాలములో ప్రధాన రేవుల అభివృద్ధి

న్యూఢిల్లీ, సెప్టెం 11

కొచ్చిన్‌లో ఈ నెల 22 నుండి సమావేశం కానున్న నేషనల్ హార్బర్ బోర్డు, మూడవ ప్రణాళికా కాలములో దేశంలోని ప్రధాన రేవుల అభివృద్ధి కార్యక్రమాన్ని చర్చించగలదు. రెండవ ప్రణాళికా కాలములో ప్రారంభింపబడిన రేవుల అభివృద్ధి కార్యక్రమాలకు బొంబాయి రేవు డాక్‌ల అభివృద్ధికి, ఆధునికీకరణకు రు. 50 కోట్లు కేటాయింపబడినవి. ఇంతకన్నా మూడవ ప్రణాళికా కాలములో చేపట్టబడే ఇతర పథకాలేమీ లేవు.

పంజాబీసూబా సమస్యపై ప్రభుత్వ స్థిరవైఖరి

తారాసింగ్‌కు ప్రమాదమే సంభవిస్తే బాధ్యత అకాలీలదే

దీక్ష విరమణకన్నా మరణమే గౌరవప్రదమని తారాసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

పంజాబీసూబా సమస్యపై భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిలో ఎట్టిమార్పు ఉండబోదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ సమస్యపై కేంద్రం మరియు పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వములకు సంబంధించినంతవరకు పార్లమెంటులో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనే తుది వాక్యమని చెప్పబడుతున్నది.

తాష్కెంట్ నుండి తిరిగి వచ్చిన ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం కేంద్ర హోం మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి పంజాబ్ గవర్నర్ గాడ్గిల్‌లతో సంప్రదించారు. అరగంటసేపు ఈ ముగ్గురు పంజాబీ సూబా సమస్యపై కూలంకషంగా చర్చించారు. పంజాబీ సూబాను ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం నిరాకరించడం సిక్కులపట్ల విచక్షణ చూపినటుల కాగలదన్న అంశాన్ని అకాలీ ఆరోపణల విచారణకై నియమించుతామన్న ఉన్నతాధికార కమిటీకి నివేదించుటకు కేంద్ర ప్రభుత్వము అంగీకరించబోదని. తెలుస్తున్నది. అవసరమైతే ప్రభుత్వం ప్రాంతీయ కమిటీలకు ఎక్కువ అధికారాల ఇవ్వదలుస్తున్నది. తారాసింగ్ నిరశనదీక్ష స్వర్ణదేవాలయంలో జరుపుకున్నందున సమయోచిత అవాంఛనీయమైన పరిస్థితి ఏర్పడితే దానికి అకాలీ దళమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వవర్గాలు సూచిస్తున్నాయి.

తారాసింగు పట్టుదల

మాస్టర్ తారాసింగ్ తన నిరశన దీక్షను వదలదలవడం లేదు. నిరశన దీక్ష ఉద్దేశ్యం నెరవేరాలని లేనిచో ఆ విధంగానే మరణించాలని వాంఛిస్తున్నాడు.

సిక్కులకు లిఖితపూర్వక సందేశాన్నిస్తూ సిక్కుల గౌరవాన్ని సాంప్రదాయాన్ని తానుపరిపోషించదలుస్తున్నామని దీక్షను విరమించి విరోహిగా మారదలవడంలేదని పేర్కొన్నారు.

తారాసింగ్‌కు ప్రతిగా నిరశనదీక్ష బూనిన యోగిరాజ్ సూర్యదేవ్ స్థితి నేడు మరింత దెబ్బతిన్నది. వీరి ఆరోగ్యం ఆందోళన కరంగానేఉన్నది.

అద్భుతమైన సెలవు దినం

న్యూయార్క్, సెప్టెం 11

ఈ వారం చివరి భాగంలో యీ సంవత్సరం కార్మిక దినాన్ని, కాలి ఫోర్నియాలో లేచిన ఆడవి నిప్పుతో, వయోమింగ్‌లోను, కొలరెడోలేమా ప్రజ్వరిల్లిన మంచుతుపానుతో ప్రాక్స ముద్రంలోని ఉష్ణపుఊటలతో, అమెరికా సంయుక్త రాష్ట్రాలు జరుపుకొన్నవి. కొన్ని కోట్ల మోటారుకార్లు రస్తాల నుండి తప్పిపోయాయి. గత ఆదివారము మధ్యాహ్నానికి రస్తాల మీద మరణించిన వారి సంఖ్య దాదాపు 180. (నెఫెన్)

మరో 171 బంగారు నాణాల పట్టుబడి

పర్కాల తాలూకా కటాక్షపురంలో

వరంగల్, సెప్టెంబరు 11

పర్కాల తాలూకా కటాక్షపురంలో బుద్ధుని బొమ్మగల స్వర్ణ నాణాలు మరో 171 దొరికాయి.

ఈ నాణాలు దొరికిన అబ్దుల్ ఖాదర్ వద్ద వరంగల్ పోలీసులు ఇంతకు క్రితం 118 నాణాలు వశపరచుకున్నారు ఆతరు 14 నాణాలను కరిగించి నగలు చేయించుకున్నాడట.

కొత్తగూడెంలో కార్బొనైజేషన్ ప్లాంటు

8 కోట్ల పెట్టుబడితో స్థాపించుటకు అవకాశాల పరిశీలన

హైదరాబాదు, సెప్టెం 11

కొంత విదేశీద్రవ్య సహాయముతో రు. 8 కోట్ల ప్రాథమిక పెట్టుబడితో కొత్తగూడెంలో తక్కువ ఉష్ణోగ్రత కార్బొనైజేషన్ ప్లాంటును నెలకొల్పుటకు వున్న అవకాశాలను కొందరు ప్రయివేటు వ్యక్తులు పరిశీలిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయమయి పరిశీలన జరిపిన కేంద్ర ప్రాంతీయ పరిశోధనాగారం అందుకు అనుకూలత వెలిబుచ్చిందట. ఈ ఫ్యాక్టరీ రోజుకు 800 టన్నుల ఇంధనాన్ని ఉత్పత్తి చేసి జంటనగరాల యింధన సమస్యను తీర్చగలదని భావించబడుచున్నది. ప్రతి సంవత్సరము యీ ప్లాంటుకు 8 లక్షల టన్నుల బొగ్గు అవసరముంటుంది.

సిక్కులపట్ల విచక్షణ

ఆరోపణ సరికాదని అశోక మెహతా

బికనీర్, సెప్టెం 11

సిక్కులపట్ల విచక్షణ చూపబడుతున్నదన్న అకాలీల ఆరోపణతో తాను ఏకీభవించడంలేదని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నిన్న ఒక ప్రకటన చేశారు అయితే కేంద్రప్రభుత్వం భాషారాష్ట్రాని ధ్యాం తాన్ని అంగీకరించినప్పుడు పంజాబీ భాష కూడా రాజ్యాంగం ఆమోదించిన భాషల్లోనిదే అయినప్పుడు పంజాబీ రాష్ట్రం ఎందుకేర్పాటు కారాదని అశోక మెహతా ప్రశ్నించారు.

బెర్లిన్ సమస్యా పరిష్కారానికి తటస్థరాజ్యాల కృషి నాయన అభినందించారు.

పంచవర్ష ప్రణాళికలు సమర్థవంతంగానే తయారు చేయబడుతున్నవిగాని సరిగా నిర్వహించబడడంలేదని అశోక మెహతా విమర్శించారు.

పంజాబ్‌లో అరెస్టులు

చండీఘర్, సెప్టెం 11

పంజాబీసూబాఆందోళన ప్రారంభమయినప్పటినుండి ఆ రాష్ట్రంలో 486 అకాలీలు 427 కమ్యూనిస్టులు అరెస్టుచేయబడినారని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కయిరాన్ తెలిపారు. ఇంకా వీరు శాకభోజనులే అదుపులోనికి తీసుకోబడినారు.

ఆదివాసులభాషలలో విద్యాబోధన

అధ్యాపకుల శిక్షణకు సంస్థ యేర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెం 11

ఆదివాసి భాషలలో ఉపాధ్యాయులను తర్ఫీదు చేసేందుకూ వాచకపుస్తకాలు తయారు చేయించేందుకూ కేంద్ర ప్రభుత్వం ఒకసంస్థను ప్రారంభించ తలపెట్టింది.

ఇందుకుగానుతృతీయప్రణాళికలో 5 లక్షల రూపాయలు కేటాయించబడనచ్చు.

తృతీయ ప్రణాళికా కాలములో 25 కోట్ల అంచనా వ్యయంతో 450 ప్రత్యేక ఆదివాసి బ్లాకులను ఏర్పరచాలని కూడా తలపెట్టబడింది. దాదాపు ఆదివాసి జనాభాకంతకూ (ఉజ్జాయింపున 2 న్నర కోట్లు) వీటి వలన ప్రయోజనం చేకూరుతుంది.

విద్య, గృహనిర్మాణం, కుటీర పరిశ్రమలు— ఈ మొదలయిన రంగాలలో కార్యక్రమాలను మరింత త్వరితముగా ఈ ప్రత్యేక బ్లాకులలో అమలు జరుపుతారు. వ్యవసాయం, ఆరోగ్యము, కమ్యూనికేషన్లు — వీటికి ప్రాధాన్యమిస్తారు. వనరులను ఏవో కొన్ని చోట్లమాత్రమేగాక విస్తృతముగా చాలా ప్రాంతాలకు లాభము కలిగేట్లు వినియోగిస్తారు.

సాధారణబ్లాకులను ప్రత్యేక బ్లాకులుగా మార్చాలని ఎర్విన్ సంఘం నిఘారసు చేసింది గత సంవత్సరము అక్టోబరులో జరిగిన రాష్ట్రాల వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రుల సమావేశం ఈప్రతిపాదనను అంగీకరించింది.

ప్రథమ ద్వితీయ ప్రణాళికలక్రింద సహకార రంగములో వెనుకబడినతరగతులు ముఖ్యంగా షెడ్యూల్డు జాతులు సాధించిన ప్రగతిని సమీక్షించి నివేదించడానికిగాను ఒక ప్రత్యేక పరిశీలక బృందం యిదివరకే నియమించబడింది.

శ్రీ కె.ఆర్.ఎఫ్. ఖిల్నానీ

తూర్పు బ్రిటిష్ ఆఫ్రికాలో భారతకమీషనరుగా నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖలోసంయుక్త కార్యదర్శిగాఉన్న శ్రీ ఖేమ్‌చంద్ రేవాచంద్ ఫతేచంద్ ఖిల్నానీ తూర్పు బ్రిటిష్ ఆఫ్రికాలో భారత ప్రభుత్వం తరపున కమీషనరుగా నియమితులయ్యారు. వీరి అధికారం రొడీషియాసమాఖ్య, న్యాసాలాండ్‌ల వరకు విస్తరించి ఉంటుంది. శ్రీ ఖిల్నానీ కమీషనరు పదవితోపాటు రువాండా యురుండీలో కాన్సల్ జనరల్ పదవిని కూడా నిర్వహిస్తారు.



ఈనెల 10వ తేదీన కేంద్ర ఆరోగ్యసమితి 9వ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు.

9వ తేదీన నిజామ్‌క్లబ్‌లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య త్రిభాషా కవిసమ్మేళనాన్ని ప్రారంభించారు.

లియోపాల్డ్ విల్లికి వెళ్లకోంబే నిరాకరణ

ఎలిజబత్‌విల్, సెప్టెం 11

నేడు లియోపాల్డు విల్‌కు వెళ్ళాలని ఆలా వెళ్లకున్న శీఘ్రపరిణామాలు కలుగుతాయని ఐక్యరాజ్య సమితి తనకుయిచ్చిన అల్టిమేటమ్‌ను తృణీకరించానని షోంబే నేడిచట విలేఖరులతో అన్నాడు.

కాంగో జాతీయ పార్లమెంట్‌కు పంపబడిన నలుగురు కటాంగా డిప్యూటీలకు సమితి హామీ యిచ్చిన మాట ప్రకారం స్వతంత్రత నివ్వలేదని ఇద్దరు డిప్యూటీలు సెప్టెంబర్ 8న బ్రాజ్‌విల్‌కు వెళ్ళిపోయారని. మరోయిద్దరి విషయం తెలియలేదని, వారు లియోపాల్డు విల్‌లో దాగియున్నారని భావించ బడుచున్నదని షోంబే విలేఖరులకు చెప్పాడు.

కటాంగా ఆదేలా ప్రభుత్వంతో సంప్రదించుటకు, లియోపాల్డు విల్‌కు తప్పనిసరియైనా ప్రతినిధుల నంపుటకు నేటిఉదయం మంత్రి మండలి నిర్ణయించిందని షోంబే తెలిపాడు ఉత్తర కటాంగాలోని కామినాలో సంప్రదింపులు జరుపుట మంచిదని ఆయన అన్నాడు.

లియోపాల్డువిల్‌కి పంపబడిన డిప్యూటీల విషయమై తన ప్రభుత్వం సమితికి తీవ్రఆక్షేపణను తెలియజేసిందని కూడ షోంబే వెల్లడించాడు.

రక్షణలో నున్న అందరు ఐరోపా అధికారులను 48 గంటలలో దేశమును వదలి వెళ్ళాలని యిచటి సమితి ప్రధాన ప్రతినిధి తనకు ఒక లేఖ అందజేశాడని, యీ విధముగా కోరుటకు సమితికి హక్కేలేదు కనుక తాను వ్యతిరేకిస్తున్నానని షోంబే అన్నాడు.

సోవియెటు పాఠశాలల వ్యవస్థ

పరిశీలనకుభారతీయవిద్యావేత్తల ప్రతినిధివర్గం రష్యాకు ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

సోవియెట్ రష్యాలోనిపాఠశాలల వ్యవస్థను పరిశీలించడానికి ముగ్గురు భారతీయ విద్యావేత్తలతో కూడిన ఒక ప్రతినిధివర్గం ఈ నెల 15 వ తేదీన సోవియెట్ రష్యాకు బయలుదేరుతున్నారు. భారతప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ సంయుక్త విద్యాసలహాదారు శ్రీ రాజారాయ్‌సింగ్ యీ ప్రతినిధివర్గానికి నాయకులు. మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎస్. డి. సుందరవడివేలు, పంజాబు ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టరు కుమారి సరళాఖన్నా సభ్యులు ఈ ప్రతినిధివర్గం సోవియెట్ రష్యాలో మూడు వారాలపాటు ఉంటారు.

పంజాబ్‌లో అరెస్టులు

చండీఘర్, సెప్టెం 11

పంజాబీసూబాఆందోళన ప్రారంభమయినప్పటినుండి ఆ రాష్ట్రంలో 486 అకాలీలు 427 కమ్యూనిస్టులు అరెస్టుచేయబడినారని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కయిరాన్ తెలిపారు. ఇంకా వీరు శాకభోజనులే అదుపులోనికి తీసుకోబడినారు.

మతకల్లోల బాధితులకు ఆర్థిక సహాయం

భోపాల్, సెప్టెం 11

జబల్‌పూర్‌లో సాగర్ నరసింహపూర్ డామోహాలో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన మతకల్లోలాల సందర్భంగా నష్టపడినవారికి ఆర్థికసహాయంక్రింద రు. 577665 పంచిపెట్టడానికి 1961-62 మధ్యప్రదేశ్ సప్లిమెంటరీబడ్జెట్‌లో అవకాశం కల్పించబడింది.

విదేశీ మారకం నిల్వల పెంచాలి

దిగుమతుల సలహా సమితి సమావేశంలో శ్రీ కె. సి. రెడ్డి సూచన

న్యూఢిల్లీ, సెప్టెం 11

అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి లభించుతున్న పరపతిని కలుపుకొన్నా మనవిదేశీమారకద్రవ్యం నిలువ రు. 186కోట్లు మాత్రమే ఉన్నందున అక్టోబరు మార్చి లైసెన్సులకాలంలో దిగుమతుల విధానములో గొప్పగా మార్పు ఉండబోదని కేంద్ర వాణిజ్యపరిశ్రమల మంత్రి శ్రీ కె.సి. రెడ్డి తెలిపారు.

దిగుమతుల సలహా సమితి సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విదేశీ మారక ద్రవ్యనిల్వలను ఇంకా తగ్గించే అవకాశము లేదనీ, రానున్న కొద్దినెలలలో ఎగుమతులను బాగా అభివృద్ధిపరచి దిగుమతులనుమరింతగా తగ్గించడము ద్వారా ఈ నిల్వలను పెంచాలి వీరు కోరారు.

వాణిజ్య పరిశ్రమల మంత్రిగా భార్జి తీసుకున్న తర్వాత తొలి మారుగా శ్రీ కె.సి రెడ్డి ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని వివిధ పరిశ్రమలలో ఉత్పత్తి శక్తిని హెచ్చించాలని కోరారు

క్రమబద్ధంగా పట్టణాల అభివృద్ధి

మురికివాడల నిర్మూలన అంటే బీదవాళ్లను వెళ్లగొట్టడంకాదని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, సెప్టెం 11

పట్టణాలు నగరాలను క్రమరహితముగా పెరుగనివ్వకూడదని పద్ధతి ప్రకారం వానిని అభివృద్ధి పరచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

టౌన్ ప్లానింగ్ శాఖ కొత్త కార్యాలయానికి ప్రారంభోత్సవము చేస్తూ ముఖ్యమంత్రి పై సూచన చేశారు. జంటనగరాలు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఇతరపట్టణాల ముసాయిదా మాస్టర్ ప్లానుల ప్రదర్శనను స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ ఎమ్. నరసింగరావు ఆవిష్కరించారు. ఆధునిక అవసరాలకు అనుగుణముగా పట్టణాలను నగరాలను అభివృద్ధి పరచుకోవాలని ప్రభుత్వం జంటనగరాలు, గుంటూరు, విశాఖపట్టణం, విజయవాడల మాస్టర్ ప్లానుల ఆమోదించిందని యితర జిల్లాలవి గూడా త్వరలో సిద్ధం చేయబడగలవనిముఖ్యమంత్రి తమ ప్రసంగంలో తెలిపారు. మాస్టర్ ప్లానుల ఉద్దేశం పట్టణాలను క్రమపద్ధతిలో అభివృద్ధిపరచడమేనని పారిశ్రామిక యూనిట్‌లు నివాస ప్రాంతాలకు ఎప్పుడూ దూరముగా ఉండాలనిసూచించారు. ముఖ్యమంత్రి మురికివాడలనిర్మూలన అంటే అక్కడ నివసించేవారిని వెళ్లగొట్టడంకాదనీ, ఆ ప్రాంతీయులకు ఆరోగ్యకరమయిన విధంగా పునరావాస సౌకర్యాలు కల్పించడమని తెలిపారు.

రు.25లక్షలనగర డ్రయినేజిపథకం పూర్తి

జాండూరులో పథకం దాదాపు పూర్తి చేయబడిన వైనం

హైదరాబాద్, సెప్టెం 11

హైదరాబాద్ డ్రయినేజి పథకాన్ని తీర్చిదిద్దుటకు రు. 8లక్షలకు పైగా ఖర్చుచేయబడినవని యిచట ఈమధ్య తెలిసింది. ఈపథకమునకు మొత్తం 25 లక్షలు ఖర్చవుతుందట.

హైదరాబాద్ డ్రయినేజీ తీర్చిదిద్దు పథకముతో సహా తాండూరు (హైదరాబాదు జిల్లా) డ్రయినేజి పథకం కూడ దాదాపుపూర్తిఅయింది. దీనికి రు. 1.18లక్షల వ్యయమయింది.

డ్రయినేజి పథక ప్రకారం 8మండలాలుగా విభజింపబడిన కరీంనగర్‌లో 8 లక్షల పథకము అమలుపరచబడుచున్నది. ఒక మండలంలో పని పూర్తి అయింది. రెండవ మండలంలో చురుకుగా పనిసాగుచున్నది. మూడవమండలంలో 1963 ఆఖరులోగా పని పూర్తి కాగలదని తెలిసింది.

సికింద్రాబాదులో పిల్లల క్లినిక్

సికిందరాబాదు మునిసిపల్ ప్రాంతములో ఒక పిల్లల క్లినిక్ యేర్పాటు చేయబడుచున్నదని తెలిసింది.

కార్పొరేటర్ల పరిశీలనా పర్యటన

మునిసిపల్ కార్పొరేటర్లు ఇతర రాష్ట్రాలకు పరిశీలనా పర్యటనార్థం వెళ్ళుటను ప్రోత్సహించకూడదని స్థానిక పరిపాలనశాఖ మునిసిపల్ కార్పొరేషనుకు ఆదేశం పంపిందట. ఇతర రాష్ట్రాలకు పర్యటనలకై వెళ్ళి అమితఖర్చులు చేయుచున్నందున ఇట్టి తాకీదు జారీచేయుటజరిగింది. పూనా, బెంగుళూరు నగరాలను పరిశీలించేందుకై ఒక పరిశీలకబృందమును పంపుటకు కార్పొరేషన్ నిర్ణయించిన విషయము పాఠకులకు విదితమే.

సూరంపల్లిఘర్షణలోక్షతగాత్రులు

విజయవాడ, సెప్టెం 11

సూరంపల్లిలో నిన్న జరిగిన ఘర్షణలో గాయపడినవారు 17 మందని మరణించిన వారు ముగ్గురని తాజాగా తెలిసింది. నిన్న గాయపడిన వారి సంఖ్య ఇద్దరని మాత్రమే ఇవ్వబడింది.

రష్యాచే మరో రెండు అణుసాధనాల పరీక్ష

పదిదినాల్లో ఆరు ప్రయోగాల నిర్వహణ

వాషింగ్టన్, సెప్టెం 11

రష్యా నిన్న మళ్లీ రెండు అణ్వస్త్రాలను గాలిలో ప్రయోగించింది. దీనితో 10 దినాల క్రితం పునః ప్రారంభించిన అణ్వస్త్రపాటవ పరీక్షల సంఖ్య ఆరుకు పెరిగింది.

నిన్న జరిగిన అణ్వస్త్ర పరీక్షలలో ఒకటి యింతవరకూ పరీక్షల పునః ప్రారంభం తరువాత ప్రయోగింపబడనంత శక్తిగలదని తెలుస్తున్నది. ఈ రెండు పరీక్షలూ కూడ నిన్న రష్యాలోని నొవాయాజెమ్లియాఅను ద్వీపం మీద ఆర్కిటిక్ ప్రాంతంలో జరిగినట్లు అమెరికా అణుశక్తి కమిషన్ నేడు వివరించింది మొదటి ప్రయోగాన్ని గురించి యీ కమిటీ నిన్న సాయంత్రమే ప్రకటించింది. ఆతర్వాత పదిగంటలలోనే రెండోప్రయోగాన్ని గురించి కూడా ప్రకటించింది.

మొదటి ప్రయోగం నిన్న అనేక మెగా టన్నుల శక్తిగలదనీ రెండో అణుసాధనం శక్తి కిలోటన్నువరకూ ఉండవచ్చునని తెలుపబడింది. మెగా టన్నుఅంటే 10 లక్షల టన్నుల టి.ఎన్.టి శక్తి అన్నమాట; అలాగే కిలోటన్ను అంటే వెయ్యి టన్నుల శక్తి

కెన్యా స్వాతంత్ర్యానికై ఐకమత్యావశ్యకత

జోమో కెన్యాటా హెచ్చరిక

నైరోబి, సెప్టెం 11

ఆఫ్రికా ప్రజలు ఐకమత్యం పరిపోషించుకోవాలనీ లేకుంటే కెన్యాకు స్వాతంత్ర్య సిద్ధి ఆలస్యమౌతుందనీ నిన్న కెన్యాఆఫ్రికానాయకుడుజోమో కెన్యాటా ఒక హెచ్చరికచేశాడు.

ఆఫ్రికా స్టేడియంలో నిన్న 50 వేల మంది హాజరయిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ జోమోకెన్యాటా ఆఫ్రికా నాయకులు కొందరిలో ఏర్పడిన అధికారదాహమే ఆఫ్రికా ప్రజల్లో విభేదాలకు దారి తీసిందన్నాడు. అధికారములో ఉన్న కెన్యా ఆఫ్రికా డెమోక్రాటిక్ యూనియన్‌కుగాని, ప్రతిపక్షంగాఉన్న కెన్యాఆఫ్రికన్ జాతీయ యూనియన్‌కుగాని లభ్యం కెన్యా స్వాతంత్ర్యమేనని ఆయన అన్నాడు. ఐకమత్యం ప్రదర్శించి లభ్యాన్ని సాధించుకోవాల్సిందిగా కోరుతున్నాను అని ఆయన హెచ్చరించాడు. ఉభయపక్షాల ఐకమత్యానికయి తాను నాయకత్వం వహించడం మీకిష్టమేనా అని కెన్యాటా ప్రజల్ని కోరగా వారంతా చేతులెత్తారు; ఆ పిమ్మట తొనికపయి ఉభయపక్షాల ఐక్యతకు పరస్పరం ప్రకటించారు.

సోషలిజాన్ని సాధించాలి

కేంద్ర రక్షణమంత్రి సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 11

భారతదేశంలో సోషలిజాన్ని స్థాపించ లేకపోయినచో అరాచకమో లేక నియంతృత్వమో తప్పదని రక్షణ మంత్రి కృష్ణమీనన్ ఇక్కడ హెచ్చరించారు. మనం సవ్యంగా జీవించడానికి సోషలిజమే గత్యంతరమన్నారు.

గాంధీభవన్ ఆవరణలో జరిగిన కాంగ్రెస్‌వాదులు సానుభూతిపరుల సభలో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ పై విధంగా తెలిపారు. దీనికి ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పల్లంరాజు అధ్యక్షత వహించారు.

టెక్సాస్ లూషియానా రాష్ట్రాలకు తుఫాను

ప్రాణభీతితో ఇతర ప్రాంతాలకు వేలాది కుటుంబాల వలస

గాల్వస్టోన్, సెప్టెం 11

గంటకు 140 మైళ్ళ వేగంతో వీచే తుఫానుగాలి, సాధారణ స్థితికన్నా పది అడుగుల ఎత్తు సముద్రపు అలలు లేస్తున్న ఉప్పెన టెక్సాస్ కోస్తా ప్రాంతాన్ని భయంతో ముంచివేసినవి. ప్రాణభీతితో 2 లక్షల 60 వేల మంది ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయారు.

ఈ పెనుగాలి యునైటెడ్ స్టేట్సు చరిత్రలోనే ఎన్నడూ రాలేదు ఇంతవరకు. మెక్సికో జలసంధిలో ఇది కేంద్రీకృతమై ఉన్నది. ఇది క్రమంగా వాయవ్యదిశలో పయనించే సూచనలు ఉన్నాయి. టెక్సాస్ లూషియానా రాష్ట్రాల కోస్తా ప్రజలు అనేకులుతమ కుటుంబాలను అవసర సామగ్రిని తీసుకొని సురక్షిత ప్రాంతాలకు ఈ తుఫాను భయంతో ఎగబ్రాకుతున్నారు.

ఆకాశవాణి సంగీత పరీక్షక సంఘం

ఉత్తర, దక్షిణ సంఘాల సభ్యుల నియామకం

న్యూఢిల్లీ, సెప్టెం 11

ఆకాశవాణి సంగీతానికి సంబంధించిన అడిషన్ బోర్డు, ఉత్తర మండల సంఘములో జునాగఢ్‌కు చెందిన శ్రీ సి. ఆర్. రాజా, బొంబాయికి చెందిన శ్రీ శాంతిలాల్ హెచ్. గుజార్ ఒక సంవత్సరంపాటు సభ్యులుగా నియమితులయ్యారు.

అదేవిధంగా దక్షిణమండలి సంఘంలో మద్రాసుకు చెందిన ఆచార్య పి. శాంబమూర్తి, కర్నూలు వైద్య కళాశాలకు చెందిన డాక్టర్ ఎస్. ఏపాకపాణి, ఢిల్లీవిశ్వవిద్యాలయంలో కర్నాటక సంగీతశాఖ ప్రొఫెసరు శ్రీ వి. వి. సెడగోపన్, ఎర్నాకులంకు చెందిన శ్రీ టి. ఎమ్. మహాలింగఅయ్యర్ మద్రాసుకు చెందిన శ్రీ కె. చంద్రశేఖరన్‌లు మరొక సంవత్సరంపాటు సభ్యులుగా నియమితులయ్యారు.

ఈ సంగీత పరీక్షక సంఘం ఆకాశవాణి సంగీత కార్యక్రమాల ప్రసారం కొరకయి గాయకులగాత్రం పరీక్షించి అర్హులయిన వారిని ఎంచుకుంటుంది.

చిమ్‌కో-లాక్స్

అద్భుతముగా పనిచేయు విరేచనమాత్రలు

* చురుకుదనము * మంచిరుచి * హాయినిచ్చును

అవసరమైన వస్తువులన్నియు సరైన పాళ్ళలో కలుపబడి క్రమమైన పద్ధతిలో మలబద్ధమును తీసివేయునట్టివి.

తయారుచేయువారు:

హెన్రీ ఎస్. క్లేర్క్ & కంపెనీ

కలకత్తా.

ప్రత్యేకముగా:

చిమ్‌కో కార్పొరేషన్

చిమ్‌కో ట్రేడ్‌మార్క్ యజమానులు,

మహబూబ్‌గంజ్ - హైదరాబాద్ - (ఆం. ప్ర.)

[A. A.]

"ఇండో-సోవియట్ రకం గోధుమ

లెనిన్‌గ్రాడ్, సెప్టెం 11

సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు త్వరలో పంటకు వచ్చి, యెక్కువ రాలుబడిని యివ్వగల రకము భారతీయ గోధుమ విత్తనాలను వీరు భూములలో నాటి ఫలితాలను పరిశీలిస్తున్నారు.

లెనిన్‌గ్రాడ్‌లోని అఖిలయూనియన్ మొక్కల పెంపకము విద్యాసంస్థలో ఉన్న భారతదేశపు 2,000 రకాల ధాన్యపు విత్తనాల్లోంచి యీ విత్తనాలు సేకరించబడ్డాయి. ఇటీవలి మాసాల్లోనే భారతదేశము నుండి 400 రకాల విత్తనాలు వచ్చాయి.

ఈ సంస్థకు చెందిన విజ్ఞాన శాస్త్రవేత్తలు భారతదేశపు మొక్కలనూ, సోవియట్ దేశపు మొక్కలనూ సంకరపర్చి కొత్త రకము మొక్కను రూపొందించారు. ఈ రకము మొక్కలు త్వరగా పంటకు వచ్చి యెక్కువ రాలుబడినిస్తాయి.

నడుస్తున్న బస్సు దగ్ధం

ఎవరికీ ప్రమాదం జరుగని సంఘటన

బొంబాయి, సెప్టెం 11

నిన్న సాయంత్రము బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న బస్సు సర్వీసుకు చెందిన ఒక బస్సు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైపోయిన ప్రమాదములో 61 మంది ప్రయాణికులు, డ్రయివర్, క్లీనర్, కండక్టరు కూడా గాయాలు తగులకుండా బయల్పడగలిగారు.

ఈ బస్సు ప్రయాణముచేస్తుండగా ఇంజన్‌నుండి నిప్పురవ్వలు రావడము కొందరు ప్రయాణికులు చూశారు. వెంటనే డ్రయివరు, కండక్టరు ప్రయాణికుల్ని దింపివేశారు. అందరూ దిగిన తరువాత బస్సు కుతాగా నిప్పంటుకొని దగ్ధమైపోయింది.

మేయర్ సన్మానసభ

లాల్‌దర్వాజా యువజన సంఘాధ్వర్యాన

హైద్రాబాదు, సెప్టెం 11

యువజన సంఘం లాల్‌దర్వాజ ప్రజాన సంఘకార్యాలయములో నూతనముగా ఎన్నికయిన విశాల హైద్రాబాద్ మేయర్ శ్రీ రామ్ మూర్తినాయుడుకు 10 వ ఆగస్టు ఆదివారము మధ్యాహ్నము సన్మానము జరిగింది. నవోదితకళా నికేతనము విజయ గ్రంథాలయము వారి చే మేయర్‌కు పుష్పమాలలువేయబడినవి. మేయర్ తమ ఉపన్యాసములో పురాతన నగరములో నివసించు వెనుకబడిన తరగతులవారి స్థితిగతులను గమనించి వారికి తగు సౌకర్యములు కలుగచేయుటకు పురపాలక సంఘము నుండియు ప్రభుత్వమునుండియు తగు రీతిన అభివృద్ధి పరుచుటకు తన శక్తి వంచన లేకుండా సహాయ పడగలనని ఉద్ఘాటించిరి. నిరుద్యోగ సమస్యను గురించిమాట్లాడుచు పురాతననగర అభివృద్ధికొరకులఘుపరిశ్రమలనుస్థాపించుటకు ప్రభుత్వము దృష్టిని తీసుకరాగలనని చెప్పిరి. శ్రీ రాజ్‌పాల్ (స్థానికపురపాలకసంఘసభ్యులు) యువజన సంఘ అధ్యక్షులు ఉపన్యసించిరి.

శ్రీ వి. బి. రాజు

మాజీ కార్మికమంత్రి మరియు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగారు గాంధీ భవన్, హైద్రాబాద్ నుండి ఇట్లు వ్రాయుచున్నారు. నేను కూడ కండ్ల పరీక్షకై డా॥ లుఖ్మాన్ గారి కొత్త షోరూం "జనతా ఆప్టిష్యన్" నిజాం పాహిరోడ్ హైద్రాబాద్‌కు పోవుట తటస్థించినది. డాక్టర్ లుఖ్మాన్ గారు నా కంటిపరీక్షచేసి ఒక కంటిజోడు ఇవ్వగా వాడికిని. డాక్టర్ గారి కంటి నిపుణత్వమువల్ల యిచ్చిన కంటిజోడు పెట్టుకొనుటలో చాల సుఖదాయకముగుట తెల్పుటకు సంతసిస్తున్నాను. వీరు యీ వృత్తిలో బహు ప్రజ్ఞాశాలి. నేనొక అనుభవముగల వ్యక్తి తనకు సంబంధించిన ప్రతిపని బహు చాకచక్యముతో నానుభూతిగా నెరవేర్చును. వీరి ప్రతిపనిని అభినందిస్తున్నాను.

సం॥

తేది. 30-12-59

మీరు కూడా నేత్ర పరీక్ష చేసికొని కంటి అద్దములు తీసికొని రాష్ట్రపు పురాతన అనుభవ కంటి పరీక్షా నిపుణుని సేవ పొందుడు.

మేనేజర్,

"జనతా ఆప్టిష్యన్"

నిజాంపాహిరోడ్, హైద్రాబాద్.

ఫోన్ నెం. 5141.

ప్లవ సం॥ భాద్రపద శు॥ విదియ
ప 12-19 హస్త రా 6-57
రా వ 3-35 మొ: 5-19 వరకు
(శాలివాహన శకము: 21-6-1883)
12-9-1961 మంగళవారము

"క్రియ లహంకారమునం
గల్గు గ్రియ లవలన
దేహ సంబంధ మెడలక
తిరుగవలయు జన్మ
పర్యాయముల యందు
జన్మ మనంగ మిళిత
నవశుక్ల శోణిత కలిత
వృత్తి."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

12 సెప్టెంబర్ 1961

మంగళ వారము

నెహ్రూ విదేశయాత్ర

-అ॥ష్ట॥-

భారత ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ పదిదినాల విదేశయాత్ర ముగించుకొనినిన్న రాజధానీ నగరంచేరడంతో ప్రపంచంలోని శాంతిప్రియ రాజ్యాల తటస్థవిధానవిజయానికి బెల్‌గ్రేడ్ సమావేశం ఒక గీటు రాయి అయినట్లు వ్యాఖ్యానించుకోవచ్చు. ప్రపంచ వాతావరణాన్ని కలుషితంచేస్తూ భీతావహస్థితి సృష్టిస్తున్న అగ్రరాజ్యాలకు మరువరాని శాంతి హెచ్చరికగా పరిణమించిన బెల్‌గ్రేడ్ సమావేశంలో కీలకవ్యక్తిగా మన ప్రధాని వ్యవహరించడమే ఇందుకు కారణం. నిర్దిష్టమైన దృక్పథం ఏదీవ్యక్తం చేయకుండానే తటస్థ రాజ్యాలన్నీ బెల్‌గ్రేడ్‌లో సమావేశానికి పూనుకున్నాయి. కాని సమావేశానికి ముందున్న వాతావరణం కన్నసమావేశానంతర వాతావరణం బెల్‌గ్రేడ్ సమావేశం విజయవంతమైందని భావించడానికి అవకాశం కల్పించింది. బెల్‌గ్రేడ్ రాజ్యాల్లో స్థిరసంకల్పాన్ని శాంతిస్థాపనకై గట్టి ప్రయత్నం జరిపి అగ్రరాజ్యాల నొక నిర్ణయానికి బంధించివేయాలన్న వైఖరిని కల్పించి రష్యా అమెరికాలకు సంధాన కర్తగా శ్రీ నెహ్రూ వ్యవహరించడంతో అనుకున్నంతకన్న ఎక్కువ ఫలితాన్నే బెల్‌గ్రేడ్ సమావేశం సాధించినట్లయింది. ఒక్క బెర్లిన్ సమస్యవల్ల ఏర్పడిన తీవ్రతయే బెల్‌గ్రేడ్ చర్చల ప్రాతిపదిక అయిఉంటే ఫలితం యిప్పుడున్నంత ఆశాజనకంగా ఉండేదికాదేమో. రష్యాఅణ్వస్త్ర పాటవ పరీక్షల్ని పునః ప్రారంభించిన వాతావరణం బెల్‌గ్రేడ్ రాజ్యాల్లోసమావేశానికి పూర్వం లేనిదీక్షను సంతరించిపెట్టింది.

ఈ దీక్షమూలాన బెల్‌గ్రేడ్ రాజ్యాల మధ్యగల విరుద్ధభావాలన్నీ సమసిపోయి రష్యాకు, అమెరికాకు మధ్యవర్తుల్ని తమ ప్రతినిధులుగా పంపడానికి బెల్‌గ్రేడ్ సమావేశం నిర్ణయానికి రాగలిగినది. తదనుసారం మాస్కోకు వెళ్ళివచ్చిన భారత ప్రధాని నెహ్రూ రష్యా దృక్పథములోని అంతర్యాన్ని అవగాహన చేసుకున్నారన్న వార్తలు వచ్చాయి. అణ్వస్త్ర పరీక్షలు నిలిపివేయాలన్న బెల్‌గ్రేడ్ రాజ్యాల విజ్ఞప్తిని కృశ్చేవ్ ఖాతరుచేయక పోయినప్పటికీ రష్యా నిన్నగూడా ఆరవ అణ్వస్త్రాన్ని ప్రయోగించినట్లువార్త చేరి ఉన్నప్పటికీ అంతర్జాతీయ వాతావరణంలోని తీవ్రతనుతగ్గించేందుకుఆయనసుముఖత వెల్లడించినట్లుకొన్ని సమస్యలు పరిష్కార మార్గానికివచ్చినట్లు మన ప్రధాని అభిప్రాయం వెల్లడించారు. నెహ్రూ, రష్యాపర్యటన అనంతరం వెల్వడిన సంయుక్త ప్రకటనలోకూడా భారత ప్రధాని అభిప్రాయాలు అనీ, రష్యా ప్రధాని అభిప్రాయాలు అని విడివిడిగా పేర్కొనబడి శాంతిస్థాపనావశ్యకత మాత్రం సంయుక్తాభిప్రాయంగా తెలివిడి అయింది. అంటే, అమెరికాపట్లగల తన దృక్పథాన్ని మార్చుకోడానికి రష్యా అంగీకరించకపోయినప్పటికీ ప్రధానినెహ్రూవంటి శాంతివాది మధ్యవర్తిత్వానికి ఒక విలువ ఇవ్వడానికి తద్వారా సత్ఫలితాల నాశించడానికి ఉత్సుకత చూపిందన్నమాట. అమెరికాను తన బలాపాబల్యంచూపి బెదరించి యుద్ధానికి అమెరికా దిగకుండా చూడడమే తమ ఉద్దేశమైనట్లు రష్యా ప్రధాని ఎంత వివరించినప్పటికీ మన ప్రధాని అవిధానం సరైనదనినమ్మిఉండరు. హింసను అణచడానికి హింసను ప్రయోగించరాదన్న సిద్ధాంతం మనది. అటువంటి శాంతి వాదనాయకుడు కృశ్చేవ్ వాదనలోని అసామంజస్యాన్ని గుర్తెరిగియే నవంబరులో లండన్, వాషింగ్టన్‌లకుకూడా పోయి కృశ్చేవ్‌ను అభ్యర్థించినట్లే మాక్మిలన్, కెన్నడీల్ని కూడా అభ్యర్థించడానికి నిర్ణయించుకొని ఉంటారు. మున్ముందు జరుగవలసిన అంతర్జాతీయ చర్చలకు పునాదిని మాస్కోలో ప్రధాని నెహ్రూ వేసివచ్చారు. అలాగే వాషింగ్టన్‌లో యిటువంటి పునాదిని దట్టించడానికి నేడు ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో ప్రయత్నాలు ప్రారంభించుతున్నారు. ఈ భవిష్యత్ చర్చల సుముఖ వాతావరణ సాధనమే బెల్‌గ్రేడ్ రాజ్యాల సమావేశపు విజయం; దీనికి మూల సూత్రం మన ప్రధాని దక్షత తప్ప వేరు కాదు.

అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి' ముఖ్యంగా అణ్వస్త్ర నిషేధపు ఒప్పందం సాధనకు అగ్రరాజ్యాలే తమలో తాము చర్చలు జరుపుకొని ఒక నిర్ణయానికి రావడం అసాధ్యమని గతానుభవాలవల్ల గట్టిగా స్థిరపడిపోయింది. కాబట్టి అగ్రరాజ్యాలు ఒక నిర్ణయానికి రావాలంటే శాంతివాద తటస్థ దేశాల మధ్యవర్తిత్వం అవసరమన్న దృక్పథాన్ని బెల్‌గ్రేడ్ సమావేశంకల్పించింది. అంతర్జాతీయ సామరస్య కృషిలో యిదొక మెట్టు ఎక్కడంగానే భావించవలసి ఉంటుంది.

ఈసారి భారతప్రధాని శ్రీ నెహ్రూ లండన్, వాషింగ్టన్‌లకు నవంబరులో వెళ్లడం సంభవిస్తే తటస్థదేశాల నాయకుడుగా అగ్రరాజ్య సంధాన కర్తగా తన ధర్మాన్ని తాను నిర్వహించడానికి బెల్‌గ్రేడ్ రాజ్యాల పూర్తి మద్దత్ ఉండగలదు. అంతర్జాతీయ వాతావరణం అప్పటికీ సడలుపాటు చూపకపోతే అగ్రరాజ్యాల చర్చల్లో మనప్రధాని వంటి తటస్థ దేశ నాయకుడు కూడా పాల్గొని ఆ చర్చలు వైఫల్యానికి దారి తీయకుండా చూడడం అవసరం. ఇటువంటి సూచన కృశ్చేవ్ చేసిఉన్నాడు కూడా. ఇందుకుఅమెరికాకూడా అనుకూల్యాన్ని ప్రకటించగలదనే విశ్వసించవచ్చు. ఇకపై అగ్రరాజ్యాల శాంతి స్థాపన చర్చ లేవైనప్పటికీ తటస్థ దేశ నాయకుల మధ్యవర్తిత్వం క్రింద సాగితేనే ఫలితాల నివ్వగలుగుతాయి. అందుకు తగిన వ్యక్తి మన ప్రధానినెహ్రూ. బెల్‌గ్రేడ్ సమావేశంద్వారా అంతర్జాతీయ శాంతికి సంధానకర్తగా మన ప్రధాని అనధికార ప్రాతినిధ్యం వహిస్తుండడం ముదావహమే కాక, ఆశాజనకం కూడా. విజయవంతమైన మన ప్రధాని విదేశయాత్ర తిరిగి నవంబరులో కొనసాగించబడి విశ్వశాంతికి దోహదం కావాలని ఆశిస్తున్నాం.

రాష్ట్రేతరాంధ్రులు తెలుగు భాషకు 'ఎంబసీల' వంటివారు

ఆంధ్ర సాహితీ సంస్కృతుల వ్యాప్తికి డాక్టరు బూర్గుల ఉద్బోధ

కలకత్తా, సెప్టెంబరు 11

"మన సాహిత్య సంస్కృతుల విశిష్టతను అన్యులు అవగాహన చేసికొనేలా రాష్ట్రేతరాంధ్రులు. సాహిత్యప్రియులు కృషిచేయాల"ని ప్రముఖ సాహితీవేత్త, ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టరు బూర్గుల రామకృష్ణారావు కలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తు జరిపిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

స్థానిక నేషనల్ హైస్కూలు హాలులో యీనెల 2 వ తేదీన జరిగిన ఈ సన్మాన సభకు పరిషత్తు అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్. ఏ యాజులు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ముక్కామల వెంకటేశ్వరరావు గవర్నర్ శ్రీ రామకృష్ణారావుకు స్వాగతం పలుకుతూ ప్రసంగించిన పిమ్మట ముఖ్యఅతిథులనుపుష్పమాలాలంకృతులనుగావించారు. శ్రీమతి డి. మీనాక్షి "జయ జయ ప్రియ భారతి" గీతాలాపనతో సభారంభమయింది.

అధ్యక్షులు శ్రీ యాజులు మాట్లాడుతూ శ్రీ బూర్గుల బహుముఖ ప్రతిభను ప్రశంసిస్తూ వారు సాహిత్యరాజకీయరంగాలలో సవ్యసాచివంటివారు అన్నారు.

తదుపరి పరిషత్తు శ్రీ బూర్గులకు సమర్పించిన సన్మాన పత్రాన్ని శ్రీ పమిడి ముక్కల లక్ష్మణరావు చదివారు.

పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ బమ్మెన విశ్వనాథం తాము ఇతర భారతీయ భాషలలో నుండి వంగ భాషలలోనికి అనువదించి ప్రచురించిన వ్యాఖ్యాత గ్రంథాలను శ్రీ బూర్గులకు బహూకరించారు.

శ్రీ బూర్గుల తమకు జరిగిన ఘన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ ప్రసంగించారు:- "భారత దేశములో సాహితీసంస్కృతుల వైరుధ్యం ఉన్నప్పటికీ మనలో ఐక్యత అనాది నుండి చెక్కు చెదరనే లేదు. వివిధ భాషా సాహిత్యాలను పెంపొందించుకోవడములో మనంనిమగ్నులమయిఉన్నాం. అందుకై అవిరళ కృషి చేస్తున్నాం. మనం ఆశించినదానికంటె ఎక్కువ సత్ఫలితాలను సాధించాం. ఆంధ్రులకు సంబంధించినంతవరకు ఈ విషయంలో చాల పురోభివృద్ధి గోచరిస్తుంది.

కాని స్వరాష్ట్రాన్ని వదిలి బయట ప్రపంచంలో అడుగు పెట్టగల ధైర్యం చాల మంది తెలుగువారిలో కొరవడి ఉంది. మన ప్రజలు ముఖ్యముగా ఈ నాటి యువకులు - ఈ రకమయిన సాహసాన్ని ప్రదర్శించ గలగడము నేర్చుకోవాలి మన సాహిత్యసంస్కృతుల విశిష్టతను అన్యులు అవగాహన చేసుకునేలా కృషిచేయాలి. ఇలాంటి విషయాలలో ఆంధ్రసాహిత్య పరిషత్తువంటి సంస్థలు, పరరాష్ట్రాలలోను, పరదేశాలలోను "ఎంబసీ"ల వలె పని చేయాల్సిన అవసరం ఎంతో వుంది.

అయితే ఈ భాషా సాహిత్యాలను వికసింప జేసుకోవడములో ఏరాష్ట్రంలోనివారికైనా సంకుచిత దృక్పథం ఉండరాదు. ఈ విషయంపై పరిశ్రమిస్తున్నప్పుడు జాతీయ సమైక్యతను జాతీయభద్రతను పరిరక్షించుకోవాలి.

ఈ సందర్భములో పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ బమ్మెన విశ్వనాథంగారి కృషిని ప్రశంసించ వలసి ఉంది. వారు కేవలం వ్యక్తి మాత్రమే కాదు ప్రఖ్యాత సాహితీవేత్త. అంతకంటెఒక సంస్థవంటివారు. ఇట్టి కృషి జాతీయ సమైక్యతకూ, భావసమైక్యతకూఎంతో అవసరం. ఒకభాషలోనినాహిత్యాన్ని మరొక భాషలోనికి అనువదించటము ద్వారా ఒకరిని మరొకరు అర్థం జేసుకోడానికి వీలౌతుంది. ఉదాహరణకు హైద్రాబాద్ ఆంధ్రసారస్వత పరిషత్తు, ఆంధ్ర విశ్వ సాహితీ సంస్థ, కేంద్ర సాహిత్య అకాడమీకూడ ఎంతోకృషి చేస్తున్నాయి. ఇక్కడ ఆంధ్రసాహిత్య పరిషత్తుకూడ ఇలాంటికార్యక్రమాన్ని చేపట్టడం ప్రశంసనీయం. శ్రీ విశ్వనాథం గారు తాముఅనువదించిన గ్రంథాలను నాకుబహూకరించినందుకు వారికి నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను. ముందు ముందు మరింతగా కృషి చేస్తారని ఆశిస్తున్నాము ఈ సందర్భములో నా రచనలు వారికి బహూకరిస్తానని తెలియజేయడానికి సంతోషంగా ఉంది".

అనంతరం శ్రీమతి అనంత లక్ష్మీ రామకృష్ణారావుకూడ మాట్లాడారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ రావి నూతల సత్యనారాయణ వందన సమర్పణ జేశారు. జనగణమనతో సభ జయప్రదంగా ముగిసింది.

కుమ్మరకుంట్లలో మాతా శిశు సంక్షేమ కేంద్రం

నెలకొల్పుటకు అబ్బయ్యపాలెం సమితి నిర్ణయం

మానుకోట, సెప్టెం 11

కుమ్మరకుంట్ల గ్రామంలో మాతా శిశు సంక్షేమ కేంద్రాన్ని నెలకొల్పుటకు అబ్బయ్యపాలెం పంచాయతి సమితి నిశ్చయించిందని తెలుస్తున్నది.

ఈనెల 8 న యిక్కడ జరిగిన సమితికిచెందిన అన్ని స్థాయీసంఘాల సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.

(మా. వి.)

'రిగా'లో బ్రహ్మాండమైన నక్షత్ర వేధశాల

రిగా, సెప్టెం 14

ప్రస్తుతం లట్వియా రాజధాని రిగాలో నిర్మి పబడుతున్న నక్షత్రవేధశాల ప్రపంచంలోని అతి పెద్ద నక్షత్ర వేధశాలల్లో ఒకటిగా ఉంటుంది. లట్వియా ప్రఖ్యాత ఖగోళ శాస్త్రజ్ఞుడు జానిస్ ఇకౌనియర్క్స్ యీ విషయాన్ని టాస్ విలేఖరికి తెలియజేశారు.

ఈనక్షత్ర వేధశాలలో "డబుల్ ప్రొజక్షన్" యంత్రం యేర్పాటుచేయబడుతుంది. దీని ద్వారా గ్రహాలు రాశెట్ల గమనాన్ని పరిశీలించవచ్చును.

'విశ్రాంతిఅవసరంలేదు'

విదేశయాత్రనుండి తిరిగి వచ్చిన ప్రధాని నెహ్రూ తెలివిడి

న్యూఢిల్లీ, సెప్టెం 11

బెల్‌గ్రేడ్‌కు, మాస్కో, తాష్కెంట్లకు వెళ్ళి వచ్చిన తర్వాత ఇప్పుడు ఏమైనా విశ్రాంతి అవసరమనిపిస్తున్నదా అని ప్రధాని శ్రీ నెహ్రూను నేడొక విలేఖరి ప్రశ్నించారు. దానికి శ్రీ నెహ్రూ వెంటనే జవాబిస్తూ "అక్కరలేదు" అన్నారు.

"ఢిల్లీ నా కార్యక్షేత్రమూ, నా విశ్రాంతిక్షేత్రమూ కూడా"అని శ్రీ నెహ్రూ అనగా అందరూ గొల్లున నవ్వుకున్నారు.

మద్రాసులో ముగ్గురు అమెరికన్ ఫుల్ బ్రైట్ స్కాలర్లు ఏడాదిపాటు ఉన్నత విద్యాభ్యాసం

మద్రాసు, సెప్టెం 11

ఫుల్ బ్రైట్ స్కాలర్‌షిప్‌తో ముగ్గురు అమెరికన్ కాలేజి విద్యార్థులు మద్రాసులో వివిధ రంగాల్లో ఒక ఏడాదిపాటు ఉన్నత విద్య నభ్యసించబోతున్నారు. వారు రాజకీయ శాస్త్ర విద్యార్థి జార్జన్ స్నెసీగ్ చిత్రకళాకారుడు హెర్బర్టు గెస్నర్ నాట్యకిత్తె జార్జియాకష్మన్.

కారు బండికి ఢీకొని ఇద్దరి మృతి

కోయంబత్తూర్, సెప్టెం 11

సేలంకు వెళ్ళే రోడ్డుపై ఒక ఎద్దుబండికి కారు ఢీకొని పదేండ్ల బాలిక మరొకరు మరణించారు. మరో యిద్దరికి గాయాలు తగిలాయి.

ఖుతుబ్‌మీనార్ నుండి దూకి ఆత్మహత్య

న్యూఢిల్లీ, సెప్టెం 11

నిన్న ఉదయము ఖుతుబ్‌మీనార్ పైకి ఎక్కి ముప్పది మూడు సంవత్సరాల యువకుడొకడు ఆత్మహత్య చేసుకున్నాడు.

కువయిత్‌కు అరబ్‌లీగ్ సైన్యం

కైరో, సెప్టెం 11

సౌదీ అరేబియా సయినికులతో కూడుకున్న అరబ్‌లీగ్ తొలి పటాలం కువైత్‌లోని బ్రిటిష్ సైనికుల స్థానాన్ని ఆక్రమించుటకు అక్కడికి చేరింది.

కెన్నడీ-కృశ్చేవ్ సమావేశము సంభవమేనని నెహ్రూ విశ్వాసం

బెల్‌గ్రేడ్ సమావేశం విజయవంతమైందని ప్రకటన

ఢిల్లీకి భారత ప్రధాని ఆగమనం: 'శాంతియే ధ్యేయం, యుద్ధముకాదు' అని తాష్కెంట్ వీడ్కోలు సుచ్చట్లలో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

భారత ప్రధాని శ్రీ నెహ్రూ పదిదినాల విదేశయాత్ర విజయవంతముగా ముగించుకొని నేడు తాష్కెంటునుండి బయలుదేరి రాజధానీనగరము ఢిల్లీ చేరారు.

విమానాశ్రయములోనే తనను కలిసిన విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ నెహ్రూ బెర్లిన్ సమస్యా పరిష్కారానికై అగ్రరాజ్యాల ఉభయ కూటముల నాయకులూ సమావేశము కాగలరని విశ్వసిస్తున్నానన్నారు. ఈసమస్య విభేదాలకు తావైయుద్ధానికి దారి తీయడమంత అసంగత విషయము మరి ఉండదన్నారు.

ప్రపంచ తీవ్రతను గురించి అభిప్రాయము వెల్లడిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ బెల్‌గ్రేడ్ సమావేశానికి పూర్వమూ యీ తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదన్నారు. ఇప్పుడు కొంత సడలిపు గోచరిస్తున్నదనీ అయినా తిరిగి తీవ్రతకు దారితీసే సంఘటనలు ఏవైనా ఎప్పుడైనా జరుగ వచ్చునని కూడా శ్రీ నెహ్రూ అన్నారు. బెర్లిన్ సమస్యపై సమావేశము ఉందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా అగ్రరాజ్యకూటముల నాయకులు ఆ అవకాశాన్ని కుదుర్చుకోవాలనీ తాను కుదుర్చిపెట్టేదేమిటనీ అయినా సమస్యపై యుద్ధానికి దిగడమంత అసంగత విషయము మరి ఉండదనీ అన్నారు.

రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షల్ని నిలిపివేసే సూచన ఉందా అని ఒక విలేఖరి ప్రశ్నించినప్పుడు ప్రధాని శ్రీ నెహ్రూ "తాము ప్రయోగాలు తిరిగి ప్రారంభించవలసి రావడము కష్టముగానే ఉన్నట్లు కృశ్చేవ్ బహిరంగముగానే చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే అణుసాధనాల పరీక్షలు ఆపివేయగలమన్నారు. అదీ ఆయన అభిప్రాయం" అని వివరించారు

"కొంతకాలము క్రితము అణ్వస్త్ర ప్రయోగాల్ని గురించి ఒక సుదీర్ఘమైన మెమోరాండాన్ని కృశ్చేవో, రష్యా ప్రభుత్వమో ప్రకటించడం జరిగింది. అది మీరు (విలేఖరులు) గమనించారో లేదో. ఆ మెమోరాండము జెనీవా సమావేశములోని రికార్డుల్లో చేర్చడానికై అక్కడ చదువ బడింది. ఇదిమాత్రము రష్యా తన ప్రయోగాల్ని ప్రారంభించిన తరువాత రెండు రోజులకు జరిగిన విషయము"అని నెహ్రూ అన్నారు.

బెల్‌గ్రేడు విజ్ఞప్తిని గురించిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ తాము అణ్వస్త్ర పరీక్షలు ఆపజాలమని కృశ్చేవ్ తెలిపాడనీ అయితే బెల్‌గ్రేడు విజ్ఞప్తి ఆయన మనస్సుమీద ఎలాంటి ప్రభావాన్ని వేసినదీ తాను చెప్పజాలననీ అన్నారు. తాము ఘానా అధ్యక్షుడు నుక్రుమాలు కలిసి కృశ్చేవ్‌కు బెల్‌గ్రేడు విజ్ఞప్తిని అందజేశామనీ దాన్ని ఆమోదించుమనిగాని, తిరస్కరించుమనిగాని ఏమీఅడగలేదనీ ఆ విజ్ఞప్తిని అందజేసినందుకు కృశ్చేవు అభినందనలు తెలుపారనీ శ్రీ నెహ్రూ మరో ప్రశ్నకు జవాబుగా అన్నారు. అయితే మీరు వాషింగ్‌టన్ వెళ్ళేటప్పుడు అక్కడినుండి మాస్కోకు మళ్ళీ వెళ్తారా అని ఒక విలేఖరి ప్రశ్నించారు. దానికి జవాబిస్తూ నెహ్రూ అందుకు పొతువేమీ కనిపించడము లేదన్నారు.

బెల్‌గ్రేడు సమావేశము కొన్ని వర్గాలవారికి నిరాశ కలిగించిందన్న ఒక విలేఖరి రిమార్కును విమర్శిస్తూ శ్రీ నెహ్రూ ఆవర్గాలేవో తనకు తెలియదనీ అటువంటి సమావేశమువల్ల ఏవో బ్రహ్మాండమైన ఫలితాలు జరుగుతాయని ఆశించరాదనీ సమావేశ వ్యవహారాలకు సంబంధించినంతవరకూ బెల్‌గ్రేడు సమావేశము విజయవంతమైనదనే భావిస్తున్నాననీ అన్నారు.

వైనానాయకుడు మావ్ సేటుంగ్ ప్రస్తుతము రష్యాలో ఉన్నాడన్న వదంతి నిజమేనా అని ఒకరు ప్రశ్నించగా అదివదంతి మాత్రమేననీ అందులో నిజములేదనీ నెహ్రూ తెలిపారు. కృశ్చేవు-కెన్నడీ సమావేశం త్వరలో సాధ్యపడుతుందన్న అభిప్రాయానికి వచ్చారా అన్న ప్రశ్నకు జవాబిస్తూ కృశ్చేవ్ తో బెల్‌గ్రేడు విజ్ఞప్తిని అందజేశామనీ దాన్ని ఆమోదించుమనిగాని, తిరస్కరించుమనిగాని ఏమీఅడగలేదనీ ఆ విజ్ఞప్తిని అందజేసినందుకు కృశ్చేవు అభినందనలు తెలుపారనీ శ్రీ నెహ్రూ మరో ప్రశ్నకు జవాబుగా అన్నారు. అయితే మీరు వాషింగ్‌టన్ వెళ్ళేటప్పుడు అక్కడినుండి మాస్కోకు మళ్ళీ వెళ్తారా అని ఒక విలేఖరి ప్రశ్నించారు. దానికి జవాబిస్తూ నెహ్రూ అందుకు పొతువేమీ కనిపించడము లేదన్నారు.

బెల్‌గ్రేడు సమావేశము కొన్ని వర్గాలవారికి నిరాశ కలిగించిందన్న ఒక విలేఖరి రిమార్కును విమర్శిస్తూ శ్రీ నెహ్రూ ఆవర్గాలేవో తనకు తెలియదనీ అటువంటి సమావేశమువల్ల ఏవో బ్రహ్మాండమైన ఫలితాలు జరుగుతాయని ఆశించరాదనీ సమావేశ వ్యవహారాలకు సంబంధించినంతవరకూ బెల్‌గ్రేడు సమావేశము విజయవంతమైనదనే భావిస్తున్నాననీ అన్నారు.

వైనానాయకుడు మావ్ సేటుంగ్ ప్రస్తుతము రష్యాలో ఉన్నాడన్న వదంతి నిజమేనా అని ఒకరు ప్రశ్నించగా అదివదంతి మాత్రమేననీ అందులో నిజములేదనీ నెహ్రూ తెలిపారు. కృశ్చేవు-కెన్నడీ సమావేశం త్వరలో సాధ్యపడుతుందన్న అభిప్రాయానికి వచ్చారా అన్న ప్రశ్నకు జవాబిస్తూ కృశ్చేవుతో చర్చల తరువాత తనకు కలిగిన అభిప్రాయమంటూ లేదనీ ఉభయుల సమావేశమూ జరుగుతుందని విశ్వసిస్తున్నాననీ శ్రీ నెహ్రూ అన్నారు. ఇలాంటి సమావేశానికి కృశ్చేవుగాని కెన్నడీగాని మాక్మిలన్‌గాని ప్రతికూలురు కారని కూడా శ్రీ నెహ్రూ అన్నారు. డిగాల్ విషయం తాను చెప్పలేనని అందరూ అగ్ర నాయక సమావేశానికి సుముఖులేనని అటువంటి సమావేశము జరగాలనీ కూడా ఆయన పేర్కొన్నారు. ఐతే ఐక్యరాజ్యసమితి సమావేశము సంపర్కముగా కృశ్చేవు-కెన్నడీ సమావేశము సంభవమా అన్నప్రశ్నకు జవాబిస్తూ కృశ్చేవు యిప్పుడు న్యూయార్కుకు బయలుదేర జాలడనీ ఆయనకు సమితి సమావేశముకన్న జరుగనున్న రష్యా కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసు అత్యంత ప్రధానమనీ శ్రీ నెహ్రూ అన్నారు. బెల్‌గ్రేడ్ సమావేశంద్వారా ప్రపంచసంఘర్షణను దూరం చేయగలిగారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ వారా ప్రచురణలో ఇదొక చారిత్రక ప్రాణాయామ పద్ధతి అని వ్యాఖ్యానించారు. తనకు మూడో కూటమి నిర్మాణముంటే ఇష్టంలేదనీ బెల్‌గ్రేడ్ సమావేశంలో ఎవ్వరూ దాన్ని కోరనూ లేదు పైగా అట్టి ప్రస్తావనైనా రాలేదనీ నెహ్రూ స్పష్టపరిచారు.

తాష్కెంట్‌లో వీడ్కోలు

రష్యాలోని ప్రఖ్యాత ప్రత్తిఉత్పత్తి స్థానమైన తాష్కెంట్ నుండి ప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయమే బయలుదేరారు. గత 86 గంటలుగా ఉజ్బెకిస్థాన్ రాజధానిగా నెహ్రూ గడిపినప్పుడు ఇరుదేశాల ప్రాచీన సంబంధాలనుపునశ్చరణచేసిన ఉజ్బెక్ నాయకులు పుష్పమాలలువేసి, పుష్పగుచ్ఛాలందించి, గులాబి రేకులు వర్షించి ప్రధాని నెహ్రూకు వీడ్కోలిచ్చారు శాంతిస్థాపనకు భారత సోవియట్ ప్రజల సౌహార్దాభివృద్ధికి కోడ్పడగల నెహ్రూ రష్యా పర్యటనపట్ల ఉజ్బెక్ ప్రధాని అమిరోవ్ హర్షం ప్రకటిస్తూ వీడ్కోలిచ్చారు.

గతరాత్రి నెహ్రూ గౌరవార్థం ఉజ్బెక్ ప్రధాని అఫ్ అమిరోవ్ విందు చేశారు. భారతీయ పంటశాలు వడ్డించారు. ఈ సందర్భంగానే భారతీయ వృత్యాలు, భారతీయ సంగీతము కూడా ప్రదర్శించబడ్డాయి. ప్రధాని శ్రీ నెహ్రూ తమకు అన్ని చోట్లా యివ్వబడిన సౌహార్దపూర్వక స్వాగతానికి హర్షం ప్రకటించారు. రష్యా ప్రజలతోను రష్యా ప్రధాని కృశ్చేవ్‌తోను తనకు కొంతవరకు వ్యక్తిగతస్థాయికి కూడా సంబంధాలు పెరిగాయనీ యిందుకు కూడ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం సెప్టెంబరు 13

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తా॥ వా॥ 7-15 వి. లక్ష్మి 7-45 సంగీత శిక్షణ. 8-00 ఆం॥వా॥ 8-15 హిం॥వా॥ 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగ్‌దుర్గ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం 1-30 అబ్దుల్ కరీం ఖాన్: ఖయాల్, తుమ్రీ 1-50 తె॥వా॥, 2-00 హైద్రాబాదు బి వలె, 2-10 ఉ॥వా॥, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమం (ఉర్దూ) 7-00 తె॥వా॥, 7-15 ఆదావ్ ప్రచారా ఆంధ్ర భాగవత్‌కే ప్రసంగ: హిరణ్య కశ్యపుకాహాన్ (ప్రసంగం (హిందీ), జె.వి. భీమసేన్ 7-30 త్రోతలుకోరినపాటలు 8-00 వాటర్ (విజయవాడనుండిరిలే) 8-30 ఆంగ్లంలో ప్రసంగం 8-40 విరామ సంగీతం 8-45 రాగకదంబం 9-00 ఆం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 ఆంగ్లంలో ప్రసంగం 9-50 సుగమ సంగీత్, 10-00 మాళవికా కానన్: ఖయాల్ వాయకీ కానడా 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6121 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 6-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వి. లక్ష్మి 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటక గీతాలు "పరాదీ పొడుగునా" 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె॥వా॥, 7-15 హైదరాబాద్ వలె 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం॥వా॥, 8-15 హిం॥వా॥, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రీయ గీతము 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 వయోలిన్; నిలయ విద్వాంసుడు 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం 1-30 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ 1-50 తె॥వా॥, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లపాటలు 7-40 విరామ సంగీతం 7-45 లలితసంగీతం: పి బసవకుమారి 8-00 ప్రాణ రక్షణ నాటిక రచన: పువ్వాడ శేషగిరిరావు 8-30 ఎ.బి.ఆర్. వాద్యబృందం 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు సమర్పణ: ఎస్. కృష్ణస్వామి 9-00 ఆం॥వా॥, 9-15 లలితసంగీతం: పి. బసవకుమారి 9-30 జాతీయ కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే) 9-50 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

కరీంనగర్‌కు గవర్నరు దంపతుల రాక

కరీంనగర్, సెప్టెం 11

కరీంనగర్ చరిత్రలో కనీవినియెరుగని రీతిలో స్థానిక పౌరులు రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్‌కు ఆయన సతీమణి శ్రీమతి లలితాసచార్‌కు ఘనముగా స్వాగతమిచ్చారు. గవర్నర్ దంపతులు యీ నెల 8వ తేదీ సాయంత్రము హనుమకొండ నుంచి వచ్చారు. త్రోవలో ప్రజలు హర్షధ్వానాలు చేస్తూ ఆయనను పుష్పమాలలతో అలంకరించారు.

గవర్నర్ దంపతులకు స్వాగతము చెప్పిన పురప్రముఖులలో పట్టణ పురపాలక సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ ఖాజీబషీరుద్దీన్, శ్రీమతి ప్రేమలతాదేవి, అధికారులు, అనధికారులు కలరు.

గవర్నర్ రాక సందర్భములో నగరమంతా శోభాయమానముగా అలంకరించబడినది. వీధులలో తోరణాలు, అర్చీలు అమర్చబడ్డాయి. కలెక్టర్ బంగళా వద్ద గవర్నర్ శ్రీ సచార్ ప్రభృతులకు జిల్లాకలెక్టర్ దంపతులు స్వాగతమిచ్చారు. శ్రీ సచారుకు కలెక్టర్ జిల్లా అధికారులను, అనధికారులను పరిచయము చేశారు. అనంతరము శ్రీ భీమసేన్ సచార్ జిల్లాలోని శాంతిభద్రతలను గురించి తదితర సమస్యలను గురించి పోలీసు సూపరింటెండెంటుతో సంప్రదింపులు జరిపారు.

—...

పి. సి. యం. స్కూలు విద్యార్థి కార్యకర్తల ఎన్నికలు

చిల్లకిగి, సెప్టెం 11

చిల్లకిగి ప్రయిమరీ-కమ్-మిడిల్ స్కూలులో గత 6వ తేదీన ఎన్నికలు జరిగినవి. ఈక్రిందివారు ఆయా పదవులకు ఎన్నికయినారు:

అధ్యక్షులుగా దయానంద్ (వ.ఉ) ఉపాధ్యక్షులుగా సయ్యద్ లాల్, కార్యదర్శిగా ప్రభాకర్‌రావు, సహాయ కార్యదర్శిగా కుమారి సూర్యప్రభ, ఆటల కార్యదర్శిగా వహీదుస్సేన్, కోశాధికారిగా బి భూమారెడ్డి (సహోపాధ్యాయుడు), సలహాదారులుగా ఎం. హజారుద్దీన్, మహ్మద్ ఖాజీ.

—

జూలూరుపాడు గ్రామ పాఠశాల భవన ప్రారంభోత్సవం

ఖమ్మం, సెప్టెం 11

(స్వ. వి)

కొత్తగూడెం తాలూకా జూలూరుపాడు గ్రామ పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవము గత 6వ తేదీన ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంకటరావుచే జరుపబడింది.

సమావేశమునకు ఖమ్మం జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సాతులూరి సంపత్‌కుమార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు శ్రీ యన్. నారాయణ, సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ శ్రీ చేకూరి కాళయ్య ప్రసంగించారు.

పెండ్యాల సిస్టర్స్ జాతీయ గీతముతో సభా ప్రారంభము జరిగింది. శ్రీ యం. వెంకటరావుగారిచే గాన సభ కచ్చేరి జరుపబడింది.

—

చీనాబ్ నదిలో పడవ మునక: 17 గురి మృతి

సైన్‌కోట్ (వ. పాకిస్తాన్), సెప్టెం11

వరదల్లోఉన్న చీనాబ్ నదిలో ఒక బోటు నిన్న తలక్రిందులయి 14 గురు మునిగిపోయారు.

లఘుపరిశ్రమలు

(1) ఢిల్లీకి చెందిన ఒఖ్‌లా పారిశ్రామిక ఫ్రీసేట్‌లో మహిళా సిబ్బంది రేడియో సెట్టుకు పరికరాలను అమరుస్తున్న దృశ్యం (2) ఎస్టేట్ లోని రేడియో వర్కుషాపు (3) సంగీత వాద్యాలను తయారు చేసే వర్కుషాపులు.

పంజాబు లేఖ:

తారాసింగ్ తరువాత స్థితి యేమియ?

అమృత్‌సర్, సెప్టెంబరు 11

భారత ప్రభుత్వం పంజాబీ సూబా యిచ్చేందుకు నిరాకరిస్తే, తారాసింగ్ ఆమరణదీక్షవిషాదాంతమయ్యేవరకూ కొనసాగిస్తే పంజాబు మతకలహాలకు, మతోద్రేకాలకు గురియౌతుందా?

రాజకీయ వతనమనే చావుకన్నా తారాసింగు మరణించి అమర వీరుడు కావడమే చాలా మహదానందదాయకమని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. ఏ మాత్రం ఆతడివ్వడు పట్టుసడలించి తన నిరాహార దీక్షను విరమించినా చిరకాలముగా ఆకాంక్షించిన సుబా రాకపోవడము, అందువల్ల విఫల మనోరథుడు కావడం జరిగే అవకాశాలున్నందున ఆతడెంతమాత్రం తనవిధానం మార్చుకోవడం జరగదు.

ఏమైనా, ఎట్టిపరిస్థితులైనా రాష్ట్రప్రభుత్వంపుదొక్కు నేత్రక్తిసామర్థ్యాలు కలిగి యున్నదని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రానికి తెలియజేసింది అల్ప సంఖ్యాకులైన ప్రజలు తమ భాషాభివృద్ధికి తోడ్పడేహక్కువారికున్నదనీ, కుల మత జాతి విభేదాలను, భాషా విషయిక అనైక్యతను విజృంభింపజేసే వారికి కఠినశిక్ష కలదనీ శాసన సభలో సమయోచితంగానొక్కివక్కాణించడం జరిగింది.

జాతీయ సమైక్యతకు చేయూత నిస్తూ కాంగ్రెస్ వారి ప్రాంతీయ విధానాన్ని ఖండిస్తూ జనసంఘం వారు చేసిన ప్రకటన, హిందువుల భవిష్యత్ ప్రగతి కేవలం కాంగ్రెస్ వారి చేతులలోనే ఉన్నదనే వారి దృఢ నిశ్చయ ఫలితంగా చేయబడింది.

సుబా విషయంలో శ్రీ నెహ్రూ ప్రదర్శించిన స్థిర నిశ్చయం, విధాన వైఖరి యీ భావాన్ని మరింత బలపరచింది. ఇది పరోక్షంగా హిందూ మతోద్రేకశక్తులను చల్లబరచడంలో బాగా పనిచేసింది.

కైరాన్ ప్రభుత్వం పన్నెండుమంది సామ్యవాద నాయకులను అడ్డగించడం, వీరు క్రమక్రమంగా సుబా ఉద్యమంలో చేరాలనే అనధికార నిర్ణయానికి దారితీసింది. యీ రాజకీయ కక్ష కార్యదర్శి హర్‌కిషన్‌సింగ్ సుర్జిత్, ఎట్టి పరిస్థితులలో గూడా సూబా నిర్మాణంకోసం వారు తమ ఉద్యమాన్ని మానుకోవడం జరగదని నొక్కి చెప్పారు.

సామ్యవాదుల ప్రస్తావనదృష్ట్యా, వీరితో అకాలీదళంవారు చేతులు కలిపేటట్లయితే యావత్సిక్కు సమాజం సామ్యవాదులు కాగలరని, తారాసింగ్ నడుపుతున్న "దైలీ ప్రభాత్" తన సంపాదకీయ వ్యాఖ్యలో సిక్కులు సామ్యవాదుల రాజకీయ కక్షలోచేరే అవకాశాలను చర్చిస్తూ ప్రకటన చేసింది.

పదేండ్లుగా సామ్యవాదులు అకాలీదళ నాయకత్వాన్ని లాక్కొనడానికి ప్రయత్నంచేస్తూ వచ్చారు. కాని ప్రయోజనం లేకపోయింది. గత సంవత్సరం జరిగిన ఆందోళనల సమయంలో, మాస్టర్ తారాసింగ్ ధరంశాలలో ప్రభుత్వం కట్టుబాటులో ఉన్నప్పుడు, సంత్ ఫతేసింగును ఎలాగైనా తమ అభిప్రాయాల ప్రభావంతో తమకు సుముఖుడుగా చేసుకోవాలని వీరు ప్రయత్నించారు. కాని అదే సమయానికి తారాసింగునువిడుదల చెయ్యడమువల్ల వారి ప్రయత్నాలు ఫలించలేదు. కాని సామ్యవాద కక్షలోని ఉన్నత వర్గాల వారు తారాసింగ్ ఉన్నంతవరకూ ఈ పని సాధ్యంకాదని నిర్ణయించుకోవడం జరిగింది ఇటీవల రక్షకదళమువారు రాజకీయ నాయకులపై జరిపిన దాడి యీ అభిప్రాయాన్ని బలపరుస్తున్నది. వీరు ఎలాగైనా అకాలీదళ నాయకత్వాన్ని వహించాలనీ గ్రామీణులైన సిక్కులను రెచ్చగొట్టాలని పన్నాగాలు పన్నినట్లు యీ చర్య సూచిస్తుంది.

హిందూ-సిక్కు సమైక్యత తన హృదయానికి అతి ప్రియమైనదనీ దాన్ని సాధించేందుకు తన అనుచరులు తోడ్పాటు నివ్వాలనీ తారాసింగు అన్నారు. తాను లేక పోవడమువల్ల సమస్యా పరిష్కారము జరక్కపోగా యీ సమస్య బలీయముగా తయారవడము జరుగుతుందని ఆయన అన్నారు. వరసగా సంత్ ఫతేసింగు మొదలైన నాయకులు యీ నిరాహార దీక్షను కొనసాగించాలని వారు చేస్తున్న నిర్ణయము ప్రస్తుతము అకాలీల స్థిర నిశ్చయాన్ని సూచిస్తున్నది. అంతేకాక పరిష్కరింపలేని ఒక గడ్డు సమస్యను తెచ్చిపెడుతున్నదికూడా. సిక్కు ప్రజలఉద్రేకాలను రేకెత్తుతూ సుదీర్ఘముగా వీరు పోరాటాన్ని సాగింపనున్నారనేందుకు చిహ్నము వీరు సాగింపనున్న అవిరళ నిరాహార దీక్ష. లక్ష్య సిద్ధిలో వీరు అంతగా విజయము సాధింపలేకపోవడము వీరు ఎన్నికల్లో సామ్యవాదులతోను, ప్రజా సోషలిస్టులతోను, స్వతంత్రులతోను ఏకీభవించి, "పంజాబీసూబా సమితి" అనే మరొక రాజకీయ కక్షగా రూపొందేందుకు పన్నాగాలు చేశారనే సమాచారాన్ని దృఢపరుస్తుంది.

పంజాబీ సూబాకు తక్కువైందేదీ తనకక్కరలేదని హఠాత్తుగా, బహిరంగంగా తారాసింగు చేసిన హెచ్చరికయేదో మధ్యవర్తిత్వము వహించి తారాసింగును ఒక మార్గానికి తీసికొనిరావడానికి ఇకెంత మాత్రము ప్రయత్నింపలేని సర్దార్ బల్దేవ్‌సింగుకు సంభ్రమాశ్చర్యాలను కలిగించింది.

తనకుతానయి యీ నిరాహారదీక్ష ప్రారంభింపలేదనీ, ప్రభుత్వమేతనను బలవంతపెట్టి దీక్షచేసిందనీ, తాను ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తూ ఉన్నందున ప్రభుత్వమువారడ్డగింపవలరని దాని ఫలితముగా ఒక ప్రజా ఉద్యమంరాగలదనీ యిదే 1948, 1955, 1960 సంవత్సరాలలోని గత ఉద్యమ చరిత్ర సూచిస్తున్నదనీ శ్రీ తారాసింగ్ తన నిరాహార దీక్ష ప్రారంభించేముందు చెప్పారు. స్వల్పంగా మొదలుపెట్టబడిన నిరాహార దీక్ష చివరికి తీవ్రరూపందాల్చి, అకాలీదళంవారు ప్రధాని నెహ్రూను నిరంకుశ చక్రవర్తిగా, మత వాదిగా, ప్రాంతీయ తత్వంకలవాడుగా వర్ణిస్తూ సన్నివేశాన్ని మరింతఅశాంతిహీనముగా చేసింది. అని అన్నాడు తారాసింగ్.

ఈయన శ్రీ ఇవాన్ జెకిన్స్‌ను గురించి చెప్పడం ఐక్యరాజ్య సమితి తన సుబా నిర్మాణ విషయంలో చర్చలకు కేంద్రంగా ఉపయోగించుకోవాలనడం యీవిషయంలో శ్రీ సి. రాజగోపాలాచారి, జయప్రకాశ్ నారాయణ, అశోక్ మెహతా, అజయ్ ఘోష్ వీరి అభిప్రాయాలను తాను కోరడం అనేక వర్గాలవారికి యితనిపయి అసహ్యాన్ని కలిగించింది. రాజాజీ తారాసింగ్ కోరుతున్న పంజాబీ సుబా నిర్మాణానికి సుముఖుడు కావడము, తన ప్రోద్బలాన్నివ్వడము రాష్ట్రంలోని స్వతంత్ర రాజకీయ కక్ష యొక్క బలానికి గొడ్డలిపెట్టు అయిందని యీ రాజకీయ కక్ష యొక్క కార్యదర్శి డాక్టరు జడ్. ఎ. అహమ్మద్ అన్నారు. తారాసింగ్ కొనసాగిస్తున్న దీక్ష దేశాన్ని ఛిన్నాభిన్నం చేసేది, మతతత్వంకలది అని అఖిలభారత సామ్యవాద రాజకీయ కక్ష కార్యదర్శులలో ఒకరు అన్నారు. మాజీ గవర్నరు సర్ ఇవాన్ సు గురించి తారాసింగ్ చెప్పడం చాలా సంభ్రమాశ్చర్యాలను కలిగిస్తున్నదని ఆయన అన్నారు. సర్ ఇవాన్ ప్రభుత్వము క్రిందనే పంజాబు లక్షలాది హిందువులను అమాయకులైన వారిని సిక్కులను, మహమ్మదీయులను నిర్దాక్షిణ్యంగా హత్యగావింపడం జరిగిందన్నారు. గతంలో హిందూ-సిక్కు వైషమ్యాలను రాజకీయ కక్షతన స్వలాభాలకోసం ఉపయోగించుకున్నది. ఈ విషయంలో కాంగ్రెస్ యేమి తీసిపోలేదు.

రాష్ట్రంలోని యీ సంకుచితమైన మతతత్వం 1942 లో అకాలీదళము జననముతో ప్రారంభింపబడింది.

తెండరు నోటీసు

ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల మునిసిపాలిటీలో స్టేషన్‌రోడ్డు సిమెంటుచేయుటకుగాను నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు తి. 19-9-1961 వ తేదీ సాయంత్రం 3-00 (మూడు) గం॥వరకు డివిజనల్ ఇంజనీర్ (ఎల్.ఏ) వరంగల్లు (హనుమకొండ) గారిచే తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 3-30 (మూడున్నర) గంటలకు ఆయా టెండరుదారులు లేక వారిచే నియమింపబడిన ఏజంట్ల సమక్షములో తెరువబడును. సదరు పనికి సంబంధించిన డ్రాయింగులు, నమూనాలు, షరతులు మొదలైన వివరములన్నీ డివిజనల్ ఇంజనీర్ (లోకల్ అడ్మినిస్ట్రేషన్) వరంగల్లు (హనుమకొండ) గారి కార్యాలయమునుండి ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 11-00 గం॥ నుండి మధ్యాహ్నము 4-00 గంటల వరకు పొందవచ్చును.

సదరు టెండరు ఫారములు కోరుతు పంపబడే దరఖాస్తులు తి. 14-9-1961 తేదీ లోపల పై కార్యాలయమును చేరవలయును. నిర్ణీత గడువు తరువాత వచ్చు దరఖాస్తులు సాధారణముగా పరిశీలింపబడవు. టెండరు డాక్యుమెంట్లు తి. 15-9-1961 నుండి తి. 18-9-61 వరకు దొరుకును.

క్రమ సంఖ్య	వివరములు	కంట్రాక్టు సొమ్ము	ఎర్నెస్టు డిపాజిట్టు	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	పూర్తి చేయుటకు గడువు
		రూ॥ న.పై.	రు. న.పై.	రూ. న.పై.	
1.	మంచిర్యాల్ మునిసిపాలిటీలోపల స్టేషన్ రోడ్డు. సిమెంటు కాంక్రీటు చేయుట.	49 648-00	1,241-00	8-16 పనిని అప్పగించిన తేదీ నుండి 6 నెలల లోపల.	

డి. గోపాల్ రెడ్డి,
డివిజనల్ ఇంజనీర్ (ఎల్. ఏ.), వరంగల్లు (హనుమకొండ).

వాణిజ్య వాసరాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజు కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, సెప్టెం 11
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకర్రలు బియ్యం	57-00 59-00
గులజ్జు ,,	60 00 62-0
నెం 19 నెంబర్లు	58-75 61-00
దొడ్డు బియ్యం	55-00 55-50
గర్కలు	51-00 52-00
నానకరాంలు	59-00 62-00
బంగారుతీగెలు	66 50 67-00
గొట్టెబియ్యం	59-00 59-50
24 నెంబర్లు	63-50 64-00
ఎస్.కె.కె. బియ్యం	64-00 65-00
కొత్తసాంబర్లు	67-00 68-00
పాతసాంబర్లు	68-00 75-00
కుసుమబియ్యం	60-00 61-00
పచ్చజొన్నలు	29-00 30-00
చప్టిజొన్నలు	34-37 34-62
తెల్లజొన్నలు	35-50 36-00
పసుపు	114-00 118.00
కందులు పెద్దవి	43-50 44-00
కందులు చిన్నవి	86.00 87-00
మినుములు	86-00 87-00
పెసగలు	47-00 47-50
పెసలు	45-00 46-00
పులవలు	34.67 36.25
తెల్లం	25 75 41-00
మిరపకాయలు	80-00 125-00
చింతపండు	62-00 90-00
వుల్లిగడ్డ	42-00 43-00
యెల్లిగడ్డ	80-0 90-00
తెల్ల నువ్వులు	86-00 94.00
ఆముదాలు	64-00 65-00
దనియాలు	48 00 41-00
కుసుమలు	45-00 47-00
యిలాతిపల్కు పెద్దది	115-00 117-00
యిలాతికాయసం॥18	76-00 84-50
బన్సి గోధుమలు	54 00 59-00
శర్బతి గోధుమలు	45-00 50-00
పత్తిగింజలు	34-00 37-00
కందిపప్పు పెద్దది	57-00 58-00
కందిపప్పు చిన్నది	50-00 52-00
పెసగపప్పు	53-00 54-50
మినుపపప్పు	69-00 72.00
పెసరపప్పు	52-00 53-50
వల్కునూనె 10 కిలో	20-37 20-50
కల్నిపిండి	22-50 22-62
అనుములు	22-75 23-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువార్తయించినాము. గిట్టినసరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

1948లో తారాసింగ్ "పంజాబీసుబా" అని దీనికి నామకరణము చేశారు. క్రమక్రమంగా దీనికిమతప్రాతినిధ్యం యివ్వడం, ప్రభుత్వం గురుద్వారావిషయాల్లో జోక్యం కలగించుకోవడము, చివరికి భాషాతత్త్వంతో దీనికి సంబంధం కలగడం జరిగింది జమ్మూ, కాశ్మీరుల వలె యిది కూడా ప్రత్యేకరాష్ట్రముగా రూపొందాలని తారాసింగ్ వాంఛ. రాష్ట్ర మంత్రివర్గంలో సరిసమానంగా హిందువులు, సిక్కులు చేరింతర్వాత ఒకసంవత్సరానికిసచార్ భాషా సిద్ధాంతం వచ్చింది. సచార్ భాషా సిద్ధాంతం రెండు భాషా ప్రాంతాల విభజన చెయ్యకుండా హిందీ పంజాబీ భాషలకు సమాన ప్రాతినిధ్యం యిచ్చి ఉంటే యీ సంకుచితత్వానికి అంకురార్పణ జరుగకనేఉండేదని హిందువుల వాదం.

గత సంవత్సరం అకాలీ నాయకుని అడ్డగింపు ఫలితంగా ఒకప్రజాఉద్యమం రావడం, తత్ఫలితంగా 50.0 0 ల మంది కారాగారాలకు వెళ్ళడము జరిగింది. దీనివల్లనే సంత్ ఫతేసింగ్ అనే క్రొత్త నాయకుడు బయలు దేరడం దీని కొరకతడు నిరాహారదీక్ష ప్రారంభించడం, యితనితో శ్రీ నెహ్రూ జరిపిన సంభాషణలు నిష్ఫలం కావడం జరిగాయి. అందువల్లనే మరల శ్రీ తారాసింగ్ నిరాహార దీక్ష ప్రారంభింపవలసి వచ్చింది.

ఈరెండు మతకక్షలను ఐక్యపరచేందుకుయిన్నేండ్లుగాయేప్రయత్నాలూ జరగలేదు పంజాబ్‌లో శాంతిస్వలాభపరుల ఆశక్తిమీద ఆధారపడి యుంటుందిగాని ప్రజల అభిప్రాయాల శక్తి మీద కాదు (నెఫెన్)

అజంతా సైకిళ్ళు
(మధ్యతరగతి ప్రభుత్వోద్యోగులకు)
వాయిదా పద్ధతులపై లభించు చున్నవి.
సంప్రదించండి:
బి. కిషన్‌లాల్ సైకిల్ ఇండస్ట్రీస్
కిరాయి పద్ధతిన అమ్మకపు ఏజన్సీ కార్యాలయం
A. A. ఉస్మాన్‌గంజ్-హైద్రాబాద్ (ఆం. ప్ర)

4వ సంయుక్త వారం!
విశాల్ ప్రొడక్షన్స్
వరలక్ష్మీవ్రతం (తెలుగు)
తా॥ కాంతారావు కృష్ణకుమారి, రాజనాల.
దీపక్ మహల్ హైదరాబాద్. ఆటలు: 3-00, 6-15, 9-30.
చిత్రా సికింద్రాబాద్. ఆటలు: 6-15, 9-30.
మార్కండేయ- వరంగల్.
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి
దీప్‌ఖోసా వారి:
బట్వారా
తా॥ నిరూపరాయ్, ప్రదీప్‌కుమార్, రెహమాన్, శశికళ, జవహర్ కౌల్, జీవన్, లీలాచిట్నీస్, జగ్‌దీష్ సేఠి, వాస్తి, వి. గోపాల్ (నూతననటుడు)
లిబర్టీ- హైద్రాబాద్
ప్రకాష్- మంగల్ హాట్
ఆటలు: 6-15, 9-30 గం॥
శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

10వ సంయుక్త వారం!
పాశాన శౌర్యములతో సంగీత సాహిత్యములతో, అమర కన్యల మనస్సు హరించిన మానవ వీరుని గాథ.
విజయవాణి
జగదేక వీరుని కథ
దర్శకత్వం: కె.వి.రెడ్డి B.Sc(HONS)
సంగీతం: పెండ్యాల.
సాగర్-హైద్రాబాద్. 2-00, 6-00, 9-30 గం॥
అలంకార్-సికింద్రాబాద్. ఆటలు: 6-15 మరియు 9-30 గం॥
రామా వరంగల్. మోహన్ నిజామాబాద్.
—విజయ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
అవిటివాడుగా, అమాయకుడుగా రామారావు నటన, కేవలం హాస్యమేకాక, మోసం కుట్రలతో కూడిన పాత్రను సునిశిత హాస్యంతో నడిపించిన రేలంగి నటనా సామర్థ్యం యీ చిత్రంలో మీరు చూస్తారు.
శ్రీ సారథి స్టూడియోస్ వారి:
కలసివుంటే కలదుసుఖం
తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, సూర్యకాంతం.
కమల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.
ఆటలు: 2-00, 6-00 9-30. ఆటలు: 6-00, 9-30.
—నవయుగ విడుదల.

రేపటినుండి గొప్ప ప్రారంభం!
అద్భుత సాహస కృత్యములు, రసవత్తరమైన ఘట్టము, మనోహరమైన నృత్యములుగల చిత్రం.
విశ్వశాంతి పిక్చర్స్
విప్లవస్త్రీ (తెలుగు)
దర్శకత్వం: తిరుముగం సంగీతం: పామర్తి
సంభాషణలు: సముద్రాల (జూనియర్) లిరిక్స్: సముద్రాల (సీనియర్)
తా॥ ఆనందన్, ఎమ్. ఆర్. రాధ, పుష్పలత
రీగల్ హైద్రాబాద్ రాహత్ ముషీరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 6-15 మరియు 9-30.
(Nima) —అన్న పూర్ణా పిక్చర్స్ విడుదల.

నదీ ప్రవాహానికి కార్మికుని బలి

ఇండోర్, సెప్టెంబర్ 11

ఇందోర్ పట్టణంగుండా ప్రవహించే ఖాన్ నది ప్రవాహ వేగాన్ని తట్టుకో లేకదానిని దాటదలచిన మిల్ వర్కర్ ఒకడు మృత్యువాత పడ్డాడు. ఈ నదిపయిగల బ్రిడ్జిని దాటుతుండగా ఈతనికాలు జారి ప్రవాహంలోకొట్టుకో పోయాడు గడచిన మూడు రోజుల నుండి కురుస్తున్న అధిక వర్షాల వల్ల ఇక్కడ కొన్ని ఇండ్లు కూడా కూలి పోయాయి.

ఎల్లప్పుడు

శ్రావ్యముగా వినుటకు



జె. 60 మోడల్

5 వాల్వ్స్, ఎ. సి. 3 బ్యాండ్స్

లక్కు వేయబడిన

టుటోన్ వుడెన్ క్యాబినెట్

ధర: రు 220/- నెట్

సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ మరియు స్థానిక పన్నులు అదనం.



బి. ఎస్. 5 మోడల్

6 వాల్వ్స్ ఎ. సి. 5 బ్యాండ్స్

లక్కు వేయబడిన

టుటోన్ వుడెన్ క్యాబినెట్.

ధర: రు. 370/- నెట్

సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ మరియు స్థానిక పన్నులు అదనం.

తక్కువధర మోడల్

5 వాల్వ్స్ ఎ. సి. 3 బ్యాండ్స్

ధర: రు: 125/- నెట్.

* ప్రపంచ ఖ్యాతి గాంచినవి.
* ట్రాఫిక్ లైజ్డు కంపోనెంట్స్.
* 12 మాసములు గ్యారంటీ.

తయారీచేయువారు:

రీ సాకంపెనీ

ఆఫీసు: రిసాలేడియో హౌస్,

P. B. 3755

3/16, మౌంట్ రోడ్, మద్రాసు-2.

ఫ్యాక్టరీ:

బి. 8 & 9, ఇండస్ట్రియల్ ఎస్టేట్,

గిండీ, మద్రాసు-32.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు

డిస్ట్రిబ్యూటర్లు:

ఎస్. ఎస్. రేడియో అండ్

ఎలక్ట్రికల్స్

1-8-27/11, చిక్కడపల్లి,

హైదరాబాద్-20.

నేటి నుండి గురువారం వరకు

సా॥ 3-30 గం॥

ప్రత్యేక మ్యాటినీ.

బైజు బావరా

తా: మీనాకుమారి.

భారత్ భూషణ్.

సంగీతం:- నౌషాద్.

బసంత్

హైదరాబాద్.

9 వ మహత్తర వారము

శ్రావ్యమైన సంగీతముతో నిండిన

సాంఘిక చిత్రము

ఎ. వి. ఎమ్స్:

ఛాయ

(హిందీ)

తా॥ అషాఫారెఖ్, సునిల్ దత్,

నిరూపారాయ్, నజీర్ హుస్సేన్,

మోహన్ ఛోటి, లలితాపావర్,

ప్రభాత్-హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

(Bahar)

ఎక్కువ ప్రయోజన విద్యా కేంద్రానికి 7.20లక్షల అమెరికా సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

ప్రయోజన విద్యారంగంలో కార్యక్రమాలు అధికంగా విస్తరింపచేసేటందుకుపీలుగా ఎక్కోట్లోని లెటరసీవిలేజి (ప్రయోజన విద్యాకేంద్రాలు) కి అమెరికా రూ. 7,21,000 అను గ్రాంటుగా ఇచ్చింది. గాంధి మహాత్ముని శిష్యురాలైన అమెరికన్ మహిళ మిసెస్ వెల్స్ఫిఫర్ 1959లో ఆ కేంద్రానికి శంకుస్థాపనచేసింది. డాక్టర్ రాధాకమల్ ముఖర్జీ శ్రీ శామ్యూల్ మతయ్, రాజకుమారి అమృతకౌర్, శ్రీ జి. డి. బిర్లా, డాక్టర్ జకీర్, హుసేన్, శ్రీ జి. ఎల్. మెహతా లాంటి అనేకమంది భారతీయ ప్రముఖులు ఆ పథకానికి దోహదం చేకూరుస్తున్నారు.

గత 7 సంవత్సరాల్లో ఆ కేంద్రంలో ప్రయోజన విద్యా బోధనలో 40 మందికిపైగా ఉపాధ్యాయులు శిక్షణ పొందారు. ఈసంస్థముఖ్య కార్యక్రమం ఏమిటంటే నూతనంగా అక్షరజ్ఞానం పొందినవారికి బాగా అర్థమయ్యేట్టు సులభశైలిలో పుస్తకాలు రచించేటందుకు తగినరచయితలకు శిక్షణ ఇవ్వటం కొత్తగా విద్య సభ్యనింపేవారికి శైలిగా ఉండేట్టుగా ఈ కేంద్రం ఒక హిందీ వారపత్రికను కూడా ప్రచురిస్తున్నది.

ఆరోగ్యం, బలవర్ధకాహారం, శిశుపోషణ, పారిశుధ్యం, ప్రాథమిక శిక్షణ మొదలైన విషయాలమీద ఇక్కడ నిబ్బంది, రచయితలు 50 పుస్తకాలను, పత్రాలను ప్రచురించారు. అక్షరజ్ఞానం కొత్తగా పొందినవారికి చదివేటందుకు పుస్తకాలేవీ లేకుంటే వచ్చినదికాస్తా వారుక్షరలోనేమరచిపోవటం తరచు జరుగుతూంటుంది. వీటిల్లో మూడింటికి భారతప్రభుత్వం బహుమతులనుకూడా ఇచ్చింది.

అమెరికా ప్రభుత్వంమంజూరుచేసిన గ్రాంటులో కొంతభాగం ఈ ప్రయోజన విద్యాకేంద్రం ప్రచురణశాఖ విస్తరణక్రింద వినియోగిస్తారు. సిబ్బంది వేతనాలకూ, ఫిలిమ్ స్ట్రిప్స్, కీలుబొమ్మలు (చేపుచేయబడిన) నాటకాలు మొదలైన బోధనసహాయ పరికరాలు నిర్మించటానికి కూడా ఆ గ్రాంటునుఉపయోగిస్తారు. అమెరికన్ ప్రొఫెసర్ మిస్, ఎమిలీ బ్రౌన్ ఇక్కడిరైటర్స్స్కూల్ (రచయితల పాఠశాల)లో పనిచేస్తుంది. ప్రచురణ రచనా విభాగాలు, పథకాలు ప్రచురించటం మొదలైన కార్యక్రమాల్లో పాల్గొంటుంది.

.....

కడుళ్ళ కేటాయింపునకు

ఆంధ్ర చేనేత కాంగ్రెస్ హర్షం

హైదరాబాద్, సెప్టెం 11

గుంతకల్లులో యీనెల 8, 9 తేదీలలో జరిగిన ఆంధ్ర చేనేత పారిశ్రామికుల కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలలో తృతీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించుటలో బహుకాలముగా చేనేత పరిశ్రమ యెదుర్కొంటున్న సమస్యలను పరిశీలించనందుకు విచారాన్ని తెలుపుతూ ఒక తీర్మానాన్ని చేసింది

సమావేశాలకు శ్రీ ఐ వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వం యీ రాష్ట్రానికి రెండున్నర లక్షల కడుళ్ళను కేటాయించనందుకు హర్షిస్తూ మరొకతీర్మానము చేయబడినది.

మర మగ్గాలను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సమావేశంలో తీర్మానం చేయబడినది.

నేటి నుండి 10 రోజులపాటు

విజయనగరంలో ప్రణాళికా

ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెం 11

విజయనగరంలో సెప్టెంబర్ 12 నుండి 10 రోజుల వరకు "ప్రజా ప్రణాళిక" అను పంచవర్ష ప్రణాళికల ప్రదర్శన నిర్వహింపబడును. ఛార్టులు, పటాలు, ఫొటోగ్రాఫులతో కూడియుండు యీ ప్రదర్శన ప్రజల్లో ప్రణాళికా ప్రచారం చేయుట కుద్దేశించబడింది భారత ప్రభుత్వ హైదరాబాద్ ఫీల్డు ప్రదర్శన కార్యాలయము యీప్రదర్శనను నిర్వహిస్తుంది.

.....

అఖిలభారత నృత్య సంగీత

పోటీలు: దరఖాస్తులగడవు

పొడిగింపు

హైదరాబాదు, సెప్టెం 11

వై. ఎం. సి. ఏ. ఆధ్వర్యానజరిగే అఖిల భారత నృత్య,సంగీతపోటీలు అక్టోబరు 28 నుంచి 5 రోజులు జరుగుతాయని తెలుపబడుతున్నది.

ఈ దృష్ట్యా దరఖాస్తులు పంపవలసిన గడవు తేది సెప్టెంబరాఖరుకు పొడిగించబడింది.

ట్యూనిస్, సెప్టెం 11

గత జులై లో జరిగిన బిజెర్టాపోరాటంలో పట్టుకోబడిన ఖైదీల ఫ్రాన్సు ట్యూనీషియా లు మార్చుకొనడము పారంభించాయి.

లేఖావళి

వినాయక చతుర్థి సందేశం

ఆర్యా!

ఈ సంవత్సరము వినాయక చతుర్థి విషయమున అనేకులకు సందేహములు గలుగుచున్న మాట సహజమే ఇందు నాకు తోచిన ప్రమాణ వచనములు పొందుపరుస్తున్నాను.

పంచాంగము ప్రకారము గురువారం చతుర్థి (14-9-61) 13ఘడియలు, 2 విఘడియలు మాత్రమే. పూర్వదిన మగు తృతీయా బుధవారం. 11 ఘ. 47 విఘడియలు గలదు ఈ పూజ మధ్యాహ్న వ్యాపిని కావున తొలి దినమగు బుధవారము ఆచరణ యోగ్యము. ఇందుకు "నిర్ణయ సింధు"లో

శ్లో॥ చతుర్థీ గణనాథస్య మాతృ విద్ధా ప్రశస్యతే మధ్యాహ్న వ్యాపినీ చేత్సాస్యాత్పరతశ్చైత్పరేహని.

మరియు- మాతృవిద్ధాప్రశస్తా స్యాచ్చతుర్థీ గణనాయకే। మధ్యాహ్నే పరతశ్చేత్సాస్యాన్నాగ విద్ధా ప్రశస్యతే।

అను బృహస్పతి వచనములననుసరించియ తృతీయా గౌరీ వ్రతమునగూర్చి యు "చతుర్థీ యుక్తాయాం మాధవీయే" అనుటవలనను పూర్వదినమగు బుధవారము గౌరీవ్రతమునకు యోగ్యమైనందున మాతృవిద్ధయు మరియు అహఃప్రమాణము 60-30 విఘడియలున్నందుననుతృతీయా 11-47 గలిగినందున మధ్యాహ్న వ్యాప్తియు గలిగినది. మరియు పరదినమగు గురువారము మధ్యాహ్న వ్యాప్తిలేదు, మరియు పంచమి యుక్తము యోగ్యరహితమైనందునను, పై వచనములననుసరించి గౌరీపూజతో గూడిన వినాయక వ్రతము మధ్యాహ్న వ్యాప్తియు గలిగినందున 13 సెప్టెంబరు 1961 బుధవారము జరుపుట ఎంతేని సమంజసము.

బాదేపల్లి | ఇట్లు

7 సెప్టెంబరు 1961 |

కాశీరామశర్మ వైద్య

—...

బందరు-గుంటూరు

ఎక్స్ప్రెస్ సర్వీసు

ఆర్యా!

బందరునుంచి విజయవాడకు ఎక్సుప్రెస్ బస్సుఉన్నది. కానీ విజయవాడ నుంచి గుంటూరుకులేదు. బందరునుంచి కానీ చుట్టుప్రక్కల గ్రామాల నుంచి కానీ ప్రయాణీకులకు గుంటూరు వెళ్ళడానికి ఎక్సుప్రెస్ బస్సు లేనందున కొన్ని యిబ్బందులు గలుగుతున్న మాట వాస్తవం.

కనుక బందరు నుంచి గుంటూరుకు ఎక్సుప్రెస్‌ను వేయడం విషయం ఆలోచించాలని అధికార్లకు మనవి చేస్తున్నాను. ఇట్లు

కోగంటి దుర్గా మల్లికార్జునరావు

పామర్రు.

...—

నగర వార్తలు

ముంతాజ్ కళాశాల తెలుగు విద్యార్థిసంఘం

మలక్ పేటలోని ముంతాజ్ కళాశాల తెలుగు విద్యార్థి సంఘాధ్యక్షులుగా శ్రీ ఎల్. ఇ ఎస్. జయిరాజ్ బి. యస్. సి. (3 వ సంవత్సరము) ఎన్నుకోబడినాడు. ఉపాధ్యక్షుడుగా శ్రీ డి. వి. ఎల్. గోపాల కృష్ణారావు బి యస్ సి (ద్వితీయ), కార్యదర్శిగా శ్రీ చంద్రశేఖర్ బి.ఎస్.సి (ప్రథమ) ఎన్నుకోబడ్డారు.

నవ భారత బాలల సంఘేమ సంస్థ స్థాపన

"నవభారత బాలల సంఘేను సంస్థ కార్యకర్తల సమావేశము 10 వ తేదీ ఉదయం తిలక్ మెమోరియల్ హాలులో శ్రీ నండూరి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగినది. సంస్థ ఆశయాలను గూర్చి ఆయన తెలిపిరి. శ్రీయుతులు ఎల్. జి. జాగీర్దార్, ఆర్. వినయకుమారు ప్రసంగించారు. తరువాత శ్రీ ఎం. విద్యాసాగర్ ను కన్వీనరుగా ఎన్నుకొనిరి. బాలల సంఘేమము కొరకై క్లబ్బులనుస్థాపించుట, పథన మందిరాన్ని ఏర్పాటు చేయుట; బీదపిల్లలకు ఉచిత వైద్య సహాయము చేయుట, పాలు సరఫరా చేయుట; పాఠ్యపుస్తకములు, దుస్తులను పేద విద్యార్థులకు ఇచ్చుట; బాలలకు ఆటల పోటీలు, నాటకములు,పసంగముల నేర్పాటుచేయుట; బాలలకు ఉచిత చలన చిత్రములు నిర్మించుట, చూపుట మొదలగునవి ఈసంస్థ ఆశయములుగా తెలుపబడినవి.

ఆనర్సు తరగతులకు ప్రత్యేక నమూనాకోర్సు

ప్రారంభించబడుతుందని

"ఉస్మానియా" ఉపాధ్యక్షుని

ప్రకటన

హైదరాబాద్, సెప్టెం 11

(డిజేట్సు) చర్చావేదికల ద్వారా హేతువాద నాస్తికత్వ, భావ వ్రతిపాదనను పెంపొందించుకొనుటకుయువకులు తమ శక్తిని వినియోగించుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎస్ రెడ్డి కాలేజీ విద్యార్థి సంఘ సభ్యులకు సలహా యిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షులు శ్రీ రెడ్డి అన్వర్ ఉల్ ఉలేమా కాలేజి విద్యార్థి సంఘాన్ని యీనెల 9వ ప్రారంభము చేస్తూ చేసిన ప్రసంగంలో కళాశాలలలో సహ విద్యను ప్రస్తావించి అది జయప్రదంకావడానికి ప్రయోజనకరమయిన ఉన్నత విద్యను మహిళలు పొందుటకు వీలుకల్పించాలని ఆనాడే దాని అభివృద్ధి గోచరించగలదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థగా రూపొందిన భారతదేశంలో విద్యావిషయక సౌకర్యాలను విస్తృతం చేయాలని ఈ కార్యక్రమం అమలు చేయుటలో విద్యాస్థాయి పతనమయ్యే అవకాశమున్నప్పటికీ అది జరుగకుండా సర్దుబాటు చేసుకొనే వీలున్నదని ఆయన అన్నారు. విద్యాబోధ విషయంలో అధ్యాపకునికి విద్యార్థికి మధ్యవుండే సన్నిహిత సంబంధాలను పరిరక్షించుటకు విద్యాస్థాయి పడిపోకుండా వుండుటకు యీ విద్యా సంస్థలోని విద్యార్థులసంఖ్య 5 వందలకు మించకుండా వుండునట్లు సంస్థ పాలకవర్గం చూడాలని యూనివర్సిటీ ఉపాధ్యక్షులు శ్రీ రెడ్డి సూచించారు.

ఉన్నత విద్యాస్థాయిని పరిరక్షించవలసిన ఆవశ్యకతను వివరించి, వాస్తవముగా ప్రతిభవున్న విద్యార్థులు తమ శక్తిసామర్థ్యాలను యినుమడింప చేసుకొనుటకు వీలుగా ఒక ప్రత్యేక నమూనాకు చెందిన కోర్సును ఆనర్సు కోర్సు తరగతులలో ప్రవేశపెట్టడం అవసరమని ఆయన పేర్కొంటూ ప్రయోగాత్మకంగా దీనిని విశ్వవిద్యాలయావరణలోవున్న కళాశాలలలో ప్రవేశపెట్టి తర్వాత అనుబంధ కళాశాలలకు వర్తింపచేయటం జరుగుతుందని వెల్లడించారు.

అమెరికా పర్యటనలో అక్కడ తాము గమనించిన విశేషాలను పేర్కొంటూ ఆ దేశంలోని విద్యార్థి సంఘాలు మంచి పునాదులమీద నిర్వహించబడుచున్నాయన్నారు.

అక్కడివిద్యార్థులకు స్వంతగ్రంథాలయాలు, ఆటస్థలాలు, వసతి సౌకర్యాలు వున్నాయి. అధ్యాపకులకు కూడ యీ మాదిరి సౌకర్యాలేకలవు. ఈ దేశంలోని విద్యార్థి సంఘాలు అమెరికన్ విద్యార్థి సంఘాలను అనుసరించాలని, సంఘ పాలనోత్సవము, విడ్కోలు సభల వరకు యీ సంఘాలకు చెందిన వారు పరిమితమైవుండ కూడదని, వివిధ రంగాలలో విద్యార్థులు కీర్తి ప్రతిష్ఠలు పెంపొందింప చేసుకొనుటకు ఇవి కృషిచేయాలని శ్రీ డి.ఎస్. రెడ్డి ఉద్బోధించారు. వివిధ రీతులలో, యీ విద్యా సంస్థ ప్రగతిని సాధించినందుకు ఆయనసంతృప్తిని ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి ముందు సంస్థ ప్రిన్సిపాల్ సయ్యద్ అలీ శ్రీ డి.ఎస్. రెడ్డి విద్యా రంగంలోచేసిన కృషిని పేర్కొని ఆయనను అభినందించి తమ సంస్థ గత రెండేళ్లలో సాధించిన అభివృద్ధిని వివరించారు.

విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ యం. అలీమీర్జా ముఖ్యఅతిథికి స్వాగతము చెప్పారు. సంఘ కార్యదర్శి వందన సమర్పణ చేశారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనాలునిర్వహించబడ్డాయి.

స్టేషన్ వాగన్‌కూలి

9 మంది మృతి

షిల్లాంగ్, సెప్టెం 11

సిల్చెట్-షిల్లాంగ్ రోడ్‌పై ఇక్కడికి 23 మైళ్ళ దూరాన 2 వేల అడుగులలోతు లోయలోకి 14గురు ప్రయాణము చేస్తున్న స్టేషన్ వాగన్ కూలిపోయిన ప్రమాదములో 9 మంది చనిపోయారు. 5గురు తీవ్రముగా గాయపడ్డారు.

గుల్బార్గ్ నియోజక వర్గంలో

కాంగ్రెసు ఊరేగింపు

గుల్బార్గ్ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థిని బలపరుస్తూ ఒకఊరేగింపు జరుపబడింది. వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ ఊరేగింపునకు నాయకత్వం వహించారు. నగర కాంగ్రెసు అధ్యక్షులు, డిప్యూటీ మేయర్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెసు కార్యకర్తలు, కాంగ్రెసు అభిమానులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపుఅనంతరం ట్రూప్ బజార్‌లో జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు రాందేవ్, జియాబాద్ ప్రసంగిస్తూ కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు.

స్థానికవార్తలు

హైదరాబాదు కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ (15-1-5, గౌలీగూడా, బస్ స్టాండు ఎదురుగా) అధ్యక్షుడు శ్రీ వాసుదేవ నాయక్ ఇంట 16 వ తేదీ సాయంత్రము 4 గంటలకు సహకార గృహ నిర్మాణ సంఘాలన్నింటి కార్యదర్శుల సమావేశము ఏర్పాటైంది.

శ్రీ శారదాసంఘ హైదరాబాదుశాఖ ఉత్సవాన్ని శ్రీ "స్వామి సర్ స్వరూపానంద" (శ్రీరామకృష్ణ మఠము, బేగంపేట, హైదరాబాదు అం. ప్ర.) 12వ తేదీ మంగళవారం, సాయంత్రము 4-30గంటలకు బర్కత్‌పురా "ఆంధ్ర యువతీ మండలి" భవనములో ప్రారంభిస్తారు. శ్రీమతి కందాభీమళంకరం అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి డి. శారద ప్రసంగించెదరు.

—...

దివ్యజీవన సంఘము ఆధ్వర్యమున

సంఘస్థాపకులు శ్రీ స్వామి శివానంద సరస్వతి హృషీకేశవాసుల 75 వ జన్మదినము మరియు శ్రీ ఆచార్య వినోబా భావేగారి 67 వ జన్మదినము భారత గుణవర్ధక సంస్థ గ్రంథాలయం షాఅలిబండ ఆవరణలో ది 13 వ సెప్టెంబరు 61 సాయంత్రం 6-30 గంటలకు శ్రీ బి. జె. నాయుడు ప్రభుత్వ కార్యదర్శి వ్యవసాయశాఖ అధ్యక్షతలో జరుపబడును. డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు హిస్టరీ డిపార్టుమెంటు అధ్యక్షుడు ఉస్మానియా విశ్వవిద్యాలయము మరియు శ్రీ ఎం. ఎస్. కోటీశ్వరన్ మహబూబు కాలేజి హైస్కూలు మాజీ ప్రిన్సిపాలుగారు మరియు పండిత మగన్‌చంద్ వేది సర్వోదయ ప్రచారకులు ఉపన్యసించెదరు.

—

పారిశ్రామిక గృహ

నిర్మాణ పథకం

హైదరాబాద్, సెప్టెం 11

హైదరాబాదులోనిజమిస్తాన్‌పూర్‌లో పారిశ్రామిక గృహనిర్మాణ సబ్సిడీ పథకం అనుసరించి రెండు గదులుగల (రెండు అంతస్థుల) 300 గృహాలు రు. 18,20,000 ల ఖర్చు అంచనాతో నిర్మించే పథకాలను ప్రభుత్వము ఆమోదించింది. 1961-62 సం॥లో రు. 2.50 లక్షలు మంజూరు చేసింది.

పంచాయతీ బిల్లుపై

సెలెక్టు కమిటీ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 11

1959వ సం.పు ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ బిల్లుపై జాయింట్ సెలెక్టు కమిటీ తర్వాతి సమావేశం 1961 సెప్టెంబరు 18వ తేదీ ఉదయం 10గం॥ లకు హైదరాబాదు అసెంబ్లీ భవనములోని కమిటీ - గదిలో జరుగుతుంది. మరునాడు కూడా కమిటీ సమావేశమవుతుంది.

వ్యవసాయ విశ్వవిద్యాలయపు

బిల్లు సెలెక్టు కమిటీ

హైదరాబాద్, సెప్టెం 11

1961 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లుపై జాయింట్ సెలెక్టు కమిటీ ప్రథమ సమావేశం 1961 సెప్టెంబరు 16 వ తేదీన సాయంత్రం 3 గం॥లకు హైదరాబాదు అసెంబ్లీ భవనంలోని కమిటీ గదిలో జరుగుతుంది.

...—

యు. ఎస్.కు జనపనార సరుకుల

ఎగుమతి

న్యూఢిల్లీ, సెప్టెం 11

యునైటెడు స్టేట్సునుండి ఎడువులకు బదులు ఆదేశానికి రు. 3 కోట్ల మేరకు జనపనార సరుకుల ఎగుమతి చేయడానికి భారతప్రభుత్వం అంగీకరించినది.

...—

కాసా స్మారకచిహ్నంగా

జర్నలిజంలో బహుమతి

బొంబాయి జర్నలిజం కళాశాల

సంకల్పం

హైదరాబాద్, సెప్టెం 11

స్వరాజ్య స్థాపకులు, సంపాదకులు శ్రీ కాసా సుబ్బారావు జ్ఞాపకార్థం బొంబాయి జర్నలిజం కళాశాల ఒక జహుమతి నిచ్చుటకుతలపెట్టింది. జర్నలిజం సిద్ధాంతాలు, చరిత్ర పత్రంలో ప్రథమముగా నెగ్గిన విద్యార్థికి యీ బహుమతి యివ్వబడును.

...—

సవరణ

ఈనెల 10వ తేదీన వెలువడిన గోలకొండ పత్రికలో ప్రచురించబడ్డ "తెలుగుభాషపై ఉర్దూ వింత ప్రభావాలు" వ్యాస రచయిత పేరు శ్రీ మడుపు శేషారావు అని గుర్తించవలసిందని కోరుతున్నాము. —సం॥

గ్రామ వార్తలు

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు స్థాయీ సంఘ సమావేశం

వివిధఅభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

మహబూబ్‌నగర్, సెప్టెంబర్, 11

గత 8 వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్తు 4 వ స్థాయీ సంఘ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యింత వరకుసాధించబడిన అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించబడినవి 1961-62 లో స్థానికాభివృద్ధిపనులక్రింద బావులు త్రవ్వుట, పాఠశాలలనిర్మాణంతది తర 210 పనులుచేపట్టబడినవని. అందు 40 పనులపని చురుకుగా సాగుచున్నదని కలెక్టర్ యీ సమావేశంలోతెలిపారు.

వెనుకబడినతరగతులవారి ప్రయోజనార్థంతీసుకోబడిన ప్రత్యేకచర్యలను తెలుపాల్సిందిగా పరిషత్ అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి కోరగా అట్టి పనులనుగూర్చి జిల్లా సాంఘిక సంక్షేమాధికారి శ్రీ పి. శామ్యూల్ వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి పి. ఏ జిల్లాలోని ప్రాథమిక ప్రగతిని తెలియజేశారు.

పరిపాలనావికేంద్రీకరణవల్ల గ్రామ ప్రాంతాల్లో గ్రామ రాజకీయవేత్తలు క్రమంగా బయలు దేరుచున్నారనీ, అందుకొందరు అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కలిగిస్తున్నారని సమావేశంలో ఒకసభ్యుడు విచారం వెలిబుచ్చాడు. గ్రామ రాజకీయ వేత్తల మూలముగా గ్రామాల్లో రాజకీయాలున్నాయని, వారేపరిషత్తు సభ్యులుగా కూడనున్నారని పరిషత్ అధ్యక్షులు శ్రీరామచంద్రారెడ్డి చమత్కరించారు.

.....

కరీంనగరము బస్సుడిపోలో

బస్సులకొరత

కరీంనగర్, సెప్టెంబర్ 11

శ్రీ ఆర్. శంకరయ్యఇలా వ్రాస్తున్నారు.

కరీంనగరునుండి వెళ్ళవలసిన బస్సులు 9 వతేదీన సకాలములో వెళ్ళక ప్రయాణీకులకు ఇబ్బందులు తటస్థించాయి. దానికిముఖ్యకారణము సరిపోయే బస్సులు లేవని, ఉన్నవాటిలో చాలవరకు బస్సులు మరమ్మతులో ఉన్నవనీ, వాటినిసరిచేసేవర్కుషాపు ఉద్యోగులులేరని తెలుస్తుంది. ఒకరూటుకు వెళ్ళవలసిన బస్సులు వెళ్ళక వాటిని తగ్గించివేయడం జరుగుతున్నది దినదినము పెరిగిపోవుచున్న ప్రయాణీకులు నానాఅవస్థలు పడుచున్నారు. బస్సులు సరియైన వేళకు వెళ్ళకపోవుటచేత ప్రయాణీకులుఅధిక కష్టనష్టాలకుగురి అవుతున్నారుకాబట్టి కార్పొరేషన్ వారు ప్రయాణీకుల ఇబ్బందులను గమనించి తగినన్ని బస్సులను ఏర్పాట్లుచేసి చెడిపోయిన బస్సులను త్వరలో మరమ్మతుచేసి ప్రయాణీకులకు సిద్ధపరచి ప్రయాణీకులఇబ్బందులను తీర్చగలందులకు కోరుచున్నాను.

.....

దంపుడు బియ్యం పారిశ్రామికుల

సహకార సంఘ ఎన్నికలు

ఖమ్మం, సెప్టెం 11

ఖమ్మం గాంధీ దంపుడు బియ్యం పారిశ్రామిక సహకారసంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు గత ఆదివారం డా॥ గెంటాల ఉపేంద్రరావు అధ్యక్షతన జరుపబడినవి. ఈ సమావేశంలో ప్రధాన పర్యవేక్షనులుగా స్థానిక అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, కామర్స్, కోఆపరేటివ్ ఇన్స్పెక్టర్ గారలు పనిచేశారు.

ఈ క్రింది సభ్యులతో కార్యవర్గము ఎన్నుకోబడినది.

అధ్యక్షులు: శ్రీ చౌడవరపు పాపారావు, ఉపాధ్యక్షులు: శ్రీ కోనాపట్టాభి రామయ్య, కోశాధికారి: శ్రీ మేళ్ళచెర్వు రంగారావు, కార్యదర్శి: శ్రీ బచ్చుసింహాద్రి. సభ్యులు:శ్రీయుతులు బవిరిశెట్టి రాజలింగం, పెద్ది లక్ష్మీనారాయణ, కొప్పు సద్గురుమూర్తి, బి. గంగమ్మ.

కరీంనగర్ జిల్లాలో 10

స్థానాలకు స్వతంత్రపార్టీ

పోటీ చేస్తుందట

కరీంనగర్, సెప్టెం 11

కరీంనగర్ జిల్లాలో 10 శాసనసభ స్థానాలకు ఒకపార్లమెంటు స్థానానికి తమ అభ్యర్థులను నిలుపుటకు స్వతంత్రపార్టీ నిర్ణయించింది. గత 7వ తేదీన జరిగిన స్వతంత్రపార్టీ సమావేశంలో యీ నిర్ణయం తీసుకోబడింది.

...—

రాకపోకలు

1961 సెప్టెంబరు 9వ తేదీ నుండి 1961 సెప్టెంబరు 21వ తేదీ వరకు కృష్ణా-గుంటూరుజిల్లాలలోపర్యటించనున్న ఉప ముఖ్యమంత్రి, తమ పర్యటనా కార్యక్రమాన్ని రద్దు చేశారు.

రాష్ట్రంలో జనుము పంట

హైదరాబాదు, సెప్టెం 11

ఆంధ్రప్రదేశ్‌లో బొంబాయి జనుము పంట భూముల విస్తీర్ణం గడచిన సంవత్సరం వేయబడిన 74500 ఎకరాలకు బదులుగా 2 శాతం తగ్గుదలను చూపిస్తూ 729 0 ఎకరాలకు అంచనా వేయబడింది గత అయిదు సంవత్సరాలుగా యీ పంట భూమి 74500 ఎకరాలు ఉంటుండగా ఇప్పటి లెక్కల ప్రకారం 2 శాతం తగ్గుదల కనిపిస్తున్నది.

నల్గొండ జిల్లాలో పంట భూమి విస్తీర్ణం పెంచినట్లు తెలుస్తున్నది. అయితే శ్రీకాకుళం, కృష్ణా, మెదక్, మహబూబ్‌నగర్, ఆదిలాబాదులలో యీ పంట తక్కువ భూమిలో వేయబడినందువల్ల అంతంగా పెరుగుదల కనిపించదు. మిగిలిన జిల్లాలలో యీ పంటభూమి అంచనా గత సంవత్సరం వలెనే ఉన్నది. అనంతపురం, కడప, చిత్తూరు, కరీంనగర్ జిల్లాలలో యీ పంట వేయబడిన భూమి అతి స్వల్పం

శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, హైదరాబాదు, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంనగరు, ఆదిలాబాదు జిల్లాలలో ఇది ముఖ్యమైన పంట. రాష్ట్రంలో పంట పండింపబడే మొత్తం విస్తీర్ణంలో 96 శాతం యీ జిల్లాలలోనిదే.

.....

ఉష్ణదేశాల

అంటువ్యాధుల నివారణ

తాష్కెంట్, సెప్టెం 11

నాలుగు ఖండాలకు చెందిన డాక్టర్లు పాల్గొన్న ఒక అంతర్జాతీయ మహాసభ 5వ ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్ లో ప్రారంభ మయింది. వివిధదేశాలకు చెందిన 70 మంది ప్రతినిధులు మహాసభకు వచ్చారు.

విదేశీ ప్రతినిధులూ, సోవియట్ ప్రతినిధులూ ఉష్ణదేశాలలోని అంటువ్యాధుల నివారణ సమస్యను గురించి చర్చిస్తారు.

ఉజ్బెకిస్తాన్ ఆరోగ్యమంత్రి రవూఫ్ సగతోవ్ మాట్లాడుతూ అతి కొద్దికాలంలో, ఒకేతరంలో తమ దేశములో కలరా, మశూచి, చలిజ్వరం, కంఠనప్పె మొదలయిన వ్యాధులు అంతమొందింప బడ్డాయని చెప్పారు.

—...

ఇల్లుకూలి శిశువు మృతి

హైదరాబాదు, సెప్టెం 11

నేటి సాయంత్రం 7 గంటలకు పంజీర్ గంజ్ ప్రాంతంలో ఒక భవనం కూలి ఇద్దరు స్త్రీలు ఒక శిశువు చిక్కుబడినారు. ఆ శిశువు వెంటనే మరణించినది. ఫైర్ బ్రిగేడ్ వారు వచ్చి స్త్రీలను వెలికి తీశారు.

...—

క్రైస్తవులకు కాంగ్రెస్ అభ్యర్థిత్వం

పి. సి. సి. అధ్యక్షునికి

మెమొరాండం సమర్పణ

హైదరాబాదు, సెప్టెం11

వచ్చే యెన్నికలలో రాష్ట్రమందలి పార్లమెంటు నియోజక వర్గాల్లోక్రైస్తవులు కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేయుటకు తగిన అవకాశమివ్వవలిందని, ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మహాసభ తరపున అభ్యర్థిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమల్లిపూడిపళ్ళంరాజుకు ఒక మెమొరాండం అందచేసింది. క్రైస్తవ మహాసభ అధ్యక్షులు శ